ప్రజాశక్తి
మంగళవారం 1 అక్టోబర్ 2024 8 పేజీలు

గుంటూరు పల్నాడు

బెధరగొడుతున్నాయి

- కాగుతున్న నూనెల-భారీగా పెరిగిన బియ్యం ధర
- ఘాటెక్కిన ఉల్లి, టమాటో భారీగా పెరుగుదల
- కాస్తంత తియ్యగా మిర్చి

రైతు బజార్లలో ధరలు (కిలో.. రూపాయల్లో)

టమాటా	:48	బంగాళదుంప	:38
వంకాయ	:30	ఉల్లిపాయలు	:50
బెండ	:19	దోసకాయ	:25
మిర్చి	:20	క్యారెట్	:40
కాకర	:45	కొత్తిమీర కట్ట	:30
క్యాబేజి	:24	ఆకుకూరలు కట్ట	:15
దొండ	:30	బీన్స్	:64
బీరకాయలు	:45	క్యాప్సికమ్	:55

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

అన్ని రకాల నిత్యావసర వస్తువుల ధరలు రెండు నెలలుగా పెరుగుతునే ఉన్నాయి. ఎక్కువ మంది వినియోగించే టామాటా ధర రైతు బజార్లలో కిలో రూ.50 వరకు పలుకుతున్నా బహిరంగ మార్కెట్‌లో రూ.70-80 వరకు అమ్మున్నారు. గత నెలలో సంభవించిన అతి భారీ వర్షాలతో కూరగాయల తోటలు దెబ్బతినడంతో దిగుబడి తగ్గింది. ఇతర రాష్ట్రాల నుంచి కూడా దిగుబడులు రావడం లేదు. మరోవైపు గుంటూరు, పల్నాడు జిల్లాల పరిధిలో కూరగాయల సాగు కూడా పెరగడం లేదు. ప్రతి ఏటా సాగు విస్తీర్ణం తగ్గుతోంది. నీటి సరఫరా సక్రమంగా ఉన్న ప్రాంతాల్లోకూడా కూరగాయాల సాగు గత రెండేళ్లలో తగ్గింది.

ప్రస్తుతం అన్నిరకాల కూరగాయలు కిలో రూ.50 కి తగ్గడం లేదు. సాధారణ మార్కెట్‌లలో దొండ, వంకాయ, బెండ, కాకర, బీర, క్యారెట్, ఇతర దుంపలు తదితర రకాలు కిలో రూ.40 నుంచి రూ.50పైనే ఉన్నాయి. రైతు బజార్లలో మాత్రం రూ.35 నుంచి రూ.45 వరకు పలుకుతున్నాయి. ఆకు కూరలన్నీ కట్ట రూ.20 వరకు పలుకుతు న్నాయి. ఉల్లిపాయలు రైతు బజార్లలో రూ.54 నుంచి రూ.56 వరకు ఉండగా బహిరంగ మార్కెట్‌లో రూ.70 వరకు అమ్ముతున్నారు. కర్నూలు ఉల్లిపాయలు రైతు బజార్లలో రూ.50 ఉండగా బహిరంగ మార్కెట్‌లో కిలో రూ.60 పలుకుతున్నాయి. క్యారెట్‌ను కొంత కాలంగా కిలో రూ.50 నుంచి రూ.60కు విక్రయిస్తు న్నారు. రైతు బజార్లలో మాత్రం రూ.45వరకు విక్రయిస్తున్నారు. అయితే పచ్చిమిర్చి కిలో రూ.20కి తగ్గింది.

ధరలు పెరుగుతున్నా ▶ 2లో

రాజధానిలో రూ.250 కోట్లతో టెక్నాలజీ యూనిట్

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

రాజధాని అమరావతిలో రూ.250 కోట్లతో టెస్టింగ్ ఫెసిలిటీస్‌తో కూడిన ఎంఎస్‌ఎంఇ టెక్నాలజీ సెంటర్‌ను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ మేరకు ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలకు ఉత్తర్వులిచ్చింది. డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీని సమన్వయం చేసుకుంటూ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లాలని సిఆర్‌డిఎ కమిషనర్‌ను కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. అమరావతి సిఆర్‌డిఎ పరిధిలోని సుమారు 20 ఎకరాల్లో టెక్నాలజీ సెంటర్‌కు త్వరలో పునాది పడనుంది.

పట్టభద్రుల ఓట్ల నమోదుకు ఏర్పాట్లు

- అధికారులతో కలెక్టర్ నాగలక్ష్మీ సమీక్ష
- ఉమ్మడి గుంటూరు, కృష్ణా జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గంలో ఎమ్మెల్సీ ఎన్నికలు

5 లో

ఉల్లాసంగా ..ఉత్సాహంగా యుటిఎఫ్ క్రీడోత్సవాలు

8 లో

ఉద్యోగ భద్రత కోసం పోరుబాట

గుంటూరు, పల్నాడు జిల్లా కేంద్రాల్లో కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ కార్మికులు ప్రదర్శన, ధర్నాలు

గుంటూరులో ర్యాలీ నిర్వహిస్తున్న కార్మికులు, నాయకులు

ప్రజాశక్తి-గుంటూరు, పల్నాడు జిల్లా

కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ తదితర పేర్లతో ప్రభుత్వాలు వెట్టిచాకిరీ తమతో చేయిస్తున్నాయని ఉద్యోగులు, కార్మికులు విమర్శించారు. శాశ్వత పని ప్రాతిపదిక పనిచేయుచున్న పర్మినెంట్ కానటువంటి కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్, పీస్‌రేట్, ఎన్ఎంఆర్, డైలీవేజ్, థర్డ్‌పార్టీ రకరకాల పేర్లతో పనిచేస్తున్న ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులు, కార్మికులను రెగ్యులర్ చేయాలని సిఐటియు దేశ వ్యాప్తంగా డిమాండ్స్ డేలో భాగంగా సోమవారం గుంటూరు, పల్నాడు జిల్లా కేంద్రాల్లో ఆందోళనలు చేపట్టారు. గుంటూరులోని శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరం నుండి కలెక్టరేట్ వరకూ సిఐటియు ఆధ్వర్యంలో ప్రదర్శన చేయగా వివిధ ప్రభుత్వ శాఖలు, ప్రభుత్వ రంగ సంస్థలు, స్థానిక సంస్థల ఉద్యోగులు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని ఆర్‌డిఒ కార్యాలయం ఎదుట యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్టు వర్కర్స్ యునియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన చేశారు. గుంటూరు కలెక్టరేట్ ఎదుట సిఐటియు జిల్లా కార్యదర్శి బి.లక్ష్మణరావు అధ్యక్షతన జరిగిన ధర్నాలో సిఐటియు రాష్ట్ర కార్యదర్శి దయా రమాదేవి మాట్లాడుతూ కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్, డైలీవేజ్, పీస్ రేట్, ఎన్‌ఎంఆర్ తదితర ముద్దు పేర్లతో ఆయా ఉద్యోగుల శ్రమను దోచుకుంటుందని, కనీస వేతనాలు అమలు కాక చాలీచాలని వేతనాలతో బతుకీడుస్తున్నారని విమర్శించారు. ఒకే విధమైన పని చేస్తున్న పర్మినెంట్ ఉద్యోగికి ఒక రకంగా, తాత్కాలిక ఉద్యోగికి మరొక రకంగా వేతనం ఇవ్వటం అన్యాయమన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీం కోర్టు తీర్పుఇచ్చినా అమలు కావట్లేదన్నారు. కనీసం చట్ట ప్రకారం కల్పించాల్సిన పిఎఫ్, ఇఎస్ఐ, గ్రాట్యూటీ, రిటైర్మెంట్ బెనిఫిట్స్ అమలు కావడం లేదన్నారు. మహిళలు పనిచేసే చోట తీవ్రమైన సమస్యలు ఎదుర్కొంటున్నారని చెప్పారు. గతంలో సాధించుకున్నవి కూడా పోరాట ద్వారానే సాధించుకున్నాం అన్నారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై.నేతాజీ మాట్లాడుతూ సెప్టెంబర్ 1 నుండి 30వ తేదీ వరకూ సిఐటియు జాతీయ కౌన్సిల్ పిలుపులో భాగంగా జిల్లాలో అనేక పరిశ్రమలు, ప్రభుత్వ ప్రైవేటు సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులు కార్మికులను సర్వే నిర్వహించమన్నారు. గ్రామపంచాయతీ కార్మికులు, ఉన్నత విద్యాలయాలు, ప్రైవేటు విద్యాసంస్థలు అనేక చోట్ల కనీస వేతనాల అమలు కావడం లేదన్నారు. ఉద్యోగ భద్రత లేక తీవ్రమైన ఆందోళనలో కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ కార్మికులు, ఉద్యోగులు ఉన్నారన్నారు. అత్యవసర సేవలు నిర్వహిస్తున్న వారిని సైతం కాంట్రాక్ట్ పద్ధతిలో నియమించడం సరికాదన్నారు. హైకోర్టు, సచివాలయం వంటి వాటి చోటకూడా కనీస వేతనాలు అమలు కావడం లేదని అన్నారు. పీస్‌రేట్ కార్మికులు రకరకాల పేర్లతో ఉన్న కార్మికులందరూ ఐక్యంగా పోరాడాల్సిన ▶ 2లో

నరసరావుపేటలో ఆర్డీఓ మధులతకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

విశాఖ ఉక్కు పరిరక్షణకు ఉద్యమించాలి

మూడ్రోజులపాటు వివిధ సంఘాల ఆధ్వర్యంలో రిలే దీక్షలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు నినాదంతో ప్రాణ త్యాగాలతో సాధించుకున్న విశాఖ ఉక్కు కర్మాగారాన్ని కాపాడుకునేందుకు కుల మత పార్టీలకతీతంగా రాష్ట్ర ప్రజలు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని సిఐటియు, ఏఐటియుసి పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శులు ఎస్.ఆంజనేయులు నాయక్, కాసా రాంబాబులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సోమవారం సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ విశాఖ ఉక్కు పరిరక్షణకై నేటి నుండి మొదటి విద్యార్థి యువజన సంఘాలు, 2వ రోజు సిఐటియు, ఏఐటియుసి 3వ రోజు రైతు సంఘాలు ఏఐకేఎస్ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో 3 రోజులపాటు గాంధీ పార్క్ వద్ద ధర్నా చౌక్‌లో రిలే నిరాహార దీక్షలు చేపట్టనున్నట్లు తెలిపారు. మూడేళ్లుగా కార్మికులు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాటం చేస్తున్నా ప్రైవేటీకరణపై కేంద్ర ప్రభుత్వం వెనక్కి తగ్గకపోవడం దుర్మార్గమన్నారు. 1964లో విద్యార్థులు, యువత ఆకాంక్షల నుంచి పుట్టిన నినాదం. తెలుగు వారందరినీ ఏకం చేసి చేపట్టిన పోరాట ఫలితంగా వేలమంది త్యాగఫలం, 32మంది ప్రాణత్యాగంతో పురుడుపోసుకున్న విశాఖ ఉక్కు పరిశ్రమపై కార్పొరేట్‌లకు కారుచౌకగా కట్టబెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కుట్రలపై అధికార టిడిపి, జనసేన, ప్రతిపక్ష వైసిపి నోరు మెదపకపోవడం రాష్ట్ర ప్రయోజనాలు తాకట్టు పెట్టడమేనన్నారు. రైతు సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏపూరి గోపాలరావు, ఏఐటియుసి నాయకులు యు.రంగయ్య, శ్రామిక మహిళా సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ డి.శివకుమారి మాట్లాడుతూ ఉక్కు పరిశ్రమ ఏర్పాటైతే తమ జీవితాలు మారతాయని ఆ చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కలలుగన్నారు ఫ్యాక్టరీ కోసం 64 గ్రామాల్లో 26 వేల ఎకరాల భూమి ఇచ్చారని గుర్తు చేశారు. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పరిశ్రమ వద్ద పెద్ద ఎత్తున ఉద్యమం సాగుతున్నా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మొద్దు నిద్ర నటిస్తున్నాయని మండిపడ్డారు. ఉద్యమం ద్వారా నిద్రలేపాలని ప్రజా సంపద పరిరక్షణకు ప్రజలంతా ఏకమవ్వాలని పిలుపునిచ్చారు.

బె'ధర'గొడుతున్నాయి..

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం వైపు నుంచి నియంత్రణ చర్యలు లేవు. ధరల పెరుగుదల అన్ని రకాల తినుబండారాలపై పడుతోంది. హోటళ్లలో భోజనాలు, ఇతర అల్పాహారం ధరలను కూడా పెంచారు. గతంలో మిద్దెలపై కూరగాయల సాగును ప్రోత్సహించే వారు. గత ఐదేళ్లలో ఉద్యాన శాఖకు నిధులు రాకపోవడంతో చాలా వరకు ఈ సాగును పట్టించుకోవడం మానేశారు. గ్రామీణ ప్రాంతాల్లోనూ ఖాళీ స్థలాల్లో కూరగాయల సాగుకు ప్రజలను అధికారులు ప్రోత్సహించడం లేదు. ఇప్పటికీ చాలా రకాలు ఇతర రాష్ట్రాల నుంచి దిగుబతి చేసుకున్నారు. క్యారెట్, బంగాళ దుంప, క్యాప్సికమ్, బీన్స్ తమిళనాడు, కర్నాటక, తెలంగాణ రాష్ట్రాల నుంచి దిగుమతి చేసుకుంటున్నారు.

భారీగా పెరిగిన బియ్యం, నూనెల ధరలు

బియ్యం ధరలు గత రెండు నెలల కాలంలో కిలో రూ.4 నుంచి ఆరు వరకు పెరిగాయి. ప్రస్తుతం 25 కిలోల సన్న బియ్యం రూ.1500 నుంచి రూ.1600 పలుకుతున్నాయి. గత నెలలో రూ.1300నుంచి రూ.1400 ఉండగా ఈనెలలో బస్తాకు కిలోకి రూ.100 నుంచి రూ.200 వరకు పెరిగాయి. నూనె ప్యాకెట్లు ఫ్రీడం సన్‌ఫ్లవర్ రెండు నెలల క్రితం రూ.115 నుంచి ఇప్పుడు రూ.135కి పెరిగింది. కొంత మందిరూ.150 వరకు విక్రయిస్తున్నారు. మరో వైపు కందిపప్పు ధర తగ్గినా వ్యాపారులు తగ్గించడం లేదు. ప్రభుత్వం రూ.150కి విక్రయించమని ఆదేశాలు ఇవ్వడంతో అదే ధర కొనసాగిస్తున్నారు. ఇతర వస్తువులన్నీ కిలో రూ.10 నుంచి రూ.20 వరకు పెరిగాయి.

గుంటూరు ధర్నాలో మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర కార్యదర్శి దయా రమాదేవి

నరసరావుపేటలోని ఆర్‌డిఒ కార్యాలయం ఎదుట ధర్నాలో కార్మికులు, నాయకులు

ఉద్యోగ భద్రత కోసం పోరుబాట

(మొదటి పేజీ తరువాయి)

అవసరం ఉందన్నారు. నరసరావుపేటలో యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్టు వర్కర్స్ యునియన్ (సిఐటియు) రాష్ట్ర అధ్యక్షులు జె.రాజశేఖర్, సిఐటియు పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ఆంజనేయులు నాయక్ మాట్లాడుతూ విద్యుత్ రంగంలో దీర్ఘకాలంగా కాంటాక్ట్ విధానంలో పని చేస్తున్న కార్మికులను పర్మినెంట్ చేసి సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని కోరారు. పిఎఫ్, ఇఎస్ఐ ఇతర బోనస్‌లు ప్రసూతి సెలవులు మంజూరు చేయాలన్నారు. విశాఖ, విజయవాడ, ఇతర చోట్ల పరిశ్రమల్లో జరుగుతున్న ప్రమాదాల్లో కాంటాక్ట్ ఔట్సోర్సింగ్ సిబ్బంది మృతి చెందారని, ఈ నేపథ్యంలో పని ప్రాంతాల్లో రక్షణ చర్యలను యాజమాన్యాలు విస్మరిస్తున్నాయని విమర్శించారు. మృతుల కుటుంబాలకు న్యాయం చేయకుంటే దశలవారీ పోరాటాలకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు. అనంతరం ఆర్డీవో మధుల తకు వినతిపత్రం అందజేశారు. గుంటూరులో సిఐటియు జిల్లా అధ్యక్షులు డి.లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు, కె.శ్రీనివాసరావు, వి.దుర్గారావు, షేక్ హుస్సేన్‌వలి, కార్యద ర్శులు బి.ముత్యాలరావు, ఎం.భాగ్యరాజు, ఎం.రమేష్ బాబు, నాయకులు కె.బాబుప్రసాద్, ఎం.బాలాజీ, ఎం.రవి, ఎస్ఎం.వలి, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి చింతల శ్రీనివాసరావు, ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జి.పవన్, జి.నాగరాజు, మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు వేణు, వెంకటేశ్వరావు, యూనివర్సిటీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ నాయకులు గోపాల్, సునీత నాయకులు హనుమంతరావు పాల్గొన్నారు. నరసరావుపేటలో సిఐటియు పల్నాడు జిల్లా అధ్యక్షులు కె.హనుమంతరెడ్డి, శ్రామిక మహిళా సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ డి.శివకుమారి, సిఐటియు పట్టణ అధ్యక్షులు షేక్ సిలార్ మసూద్, నాయకులు మల్లయ్య, కె.రామారావు, మస్తాన్‌వలి పాల్గొన్నారు.

మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలపై రేపు సత్యాగ్రహ దీక్ష

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

మున్సిపల్ ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారం కోసం దశల వారి పోరాటంలో భాగంగా బుధవారం పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట సత్యాగ్రహ దీక్ష చేపట్టనున్నట్లు యుటిఎఫ్ నరసరావుపేట పట్టణ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఓ.కోటేశ్వరరావు, కె.వెంకటేశ్వరరావు సోమవారం తెలిపారు. ఈ మేరకు మున్సిపల్ కమిషనర్ ఎం.జస్వంత్‌రావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ పల్నాడు జిల్లా అధ్యక్షులు పి.ప్రేమ్‌కుమార్ మాట్లాడుతూ మున్సిపల్ హైస్కూల్‌లో విద్యార్థుల సంఖ్యను బట్టి తగినంత మంది ఉపాధ్యాయులను నియమించాలని ఎస్జిటి, పిఈటి, పండిట్ పోస్టులు అప్‌గ్రేడ్ చేయాలని ఖాళీగా ఉన్న ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్ పోస్ట్‌లలో అర్హులైన వారికి పదోన్నతులు ఇవ్వాలని, అర్బన్ ఎంఈఓ లను నియమించాలని, జిపిఎఫ్ ఖాతాలు తెరిపించాలని, బదిలీలు వెంటనే చేపట్టాలని నాన్ టీచింగ్ సిబ్బందిని నియమించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే అనేక మార్లు రాష్ట్ర విద్యాశాఖ అధికారుల దష్టికి తీసుకువెళ్లిన మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం చేస్తామంటున్నా ఒక్క అడుగు కూడా ముందుకు పడడం లేదని సమస్యలు పరిష్కరించాల్సిన పాఠశాల విద్యాశాఖ పట్టి పట్టనట్టుగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఈ నేపథ్యంలో అనివార్యంగా పోరుబాట పట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. జిల్లా సహాధ్యక్షులు ఎం.మోహన్‌రావు మాట్లాడుతూ మున్సిపల్ కార్యాలయం ఎదుట 10 గంటలకు సత్యాగ్రహ దీక్ష ప్రారంభం అవుతుందని, ఉపాధ్యాయులంతా పాల్గొనాలని కోరారు. కమిషనర్‌ను కలిసిన వారిలో యుటిఎఫ్ నాయకులు అఖిబ్ బాష, ఓ సాంబయ్య, జిల్లా కార్యదర్శులు ఉషాశౌరిరాణి, వెంకటేశ్వర్లు, ఆంజనేయులు, నాగయ్య, పూర్ణచంద్రరావు, రమాదేవి, మురళీకృష్ణ పాల్గొన్నారు.

మద్యం దుకాణాలకు త్వరలో నోటిఫికేషన్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

మద్యం నోటిఫికేషన్‌ను ప్రభుత్వం త్వరలో విడుదల చేయనున్న నేపథ్యంలో దరఖాస్తుల స్వీకరణ కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని, ప్రక్రియ పూర్తి పారదర్శకంగా జరగాలని సంబంధిత అధికారులను పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణబాబు ఆదేశించారు. దీనిపై జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని కలెక్టరేట్‌లో ఎక్సైజ్ అధికారులతో సోమవారం సమీక్షించారు. జిల్లాలో 129 మద్యం దుకాణాలకు దరఖాస్తులు స్వీకరించబో తున్నామని, దరఖాస్తు చేసుకునేవారు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో దరఖాస్తులు చేసుకోవచ్చునని చెప్పారు. గజిట్ వచ్చిన తరువాత పూర్తి వివరాలు వెల్లడిస్తామన్నారు. ఈ సందర్భంగా దరఖాస్తుల స్వీకరణ, లాటరీ విధానంపై కలెక్టర్‌కు ఎక్సైజ్ అధికారులు వివరించారు.

అదనపు పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై అభిప్రాయం చెప్పండి

జిల్లాలో అదనపు పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై అభిప్రాయాలు గురువారంలోగా చెప్పాలని రాజకీయ పార్టీల ప్రతినిధులను కలెక్టర్ కోరారు. పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో సోమవారం సమావేశమయ్యారు. నరసరావుపేట నియోజకవర్గంలో 4 అదనపు పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, 6 పోలింగ్ కేంద్రాల చిరునామాల మార్పు, చిలకలూరిపేట నియోజకవర్గంలో ఒక అదనపు పోలింగ్ కేంద్రం ఏర్పాటు, 4 పోలింగ్ కేంద్రాల భవనాల మార్పు, ఒక పోలింగ్ కేంద్రం అడ్రస్ మార్పులకు సంబంధించి ప్రతిపాదనలను రాజకీయ పార్టీల ముందుంచి అభిప్రాయం కోరారు. 1500కు పైబడి ఓట్లున్న పోలింగ్ కేంద్రానికి అదనంగా పోలింగ్ కేంద్రం ఏర్పాటుకు కసరత్తు చేస్తున్నామన్నారు. ఈ విషయంలో ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లు వేరు వేరు పోలింగ్ కేంద్రాలకు కేటాయించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అదేశాలిచ్చామన్నారు. పలు పాఠశాలలు, భవనాల పేర్లు మారినందున వాస్తవంగా పోలింగ్ కేంద్రం అదే అయినా రికార్డుల్లో వాటి చిరునామాలు మార్చుకోవాల్సి వస్తోందన్నారు. సమావేశంలో నరసరావుపేట, సత్తెనపల్లి, గురజాల ఆర్డీవోలు మధులత, రమణాకాంత్‌రెడ్డి, మురళీకృష్ణ, నియోజకవర్గాల ఈఆర్వోలు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

దక్కని నివాస ధ్రువపత్రం

అయోమయంలో విద్యార్థిని వైద్యవిద్య

ప్రజాశక్తి- మేడికొండూరు

ఉన్నత విద్యను అభ్యసించే మెరిట్ విద్యార్థులను ప్రోత్సహించాల్సిన అధికారులు నిబంధనలను సాకుగా చూపి తమ ఉన్నత చదువులకు ప్రతికూలంగా మారుతున్నారని విద్యార్థుల తల్లిదండ్రుల ఆవేదన వ్యక్తం చేశారు. మేడికొండూరుకు చెందిన ఒక విద్యార్థిని తన చిన్న తనం నుండి ఉత్తమ ప్రతిభ కనబరిచి అనేక విజయాలు సాధించి తెలంగాణ కన్వీనర్ కోటాలో సీటు సాధించి వైద్య విద్య నభ్యసించారు. ఈ విద్యార్థిని 2014లో స్థానిక పాఠశాలలో పదవ తరగతిలో 9.8 జిపిఎ సాధించిచగా 2016 వరకు గుంటూరులో ఇంటర్ విద్యను చదివారు. తెలంగాణలో వైద్య విద్య పూర్తి చేయడం వల్ల ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో నాన్ లోకల్ గా పరిగణింపబడుతున్నారు. ప్రస్తుతం 2024 విద్యా సంవత్సరానికి ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీలో పిజి కోర్స్ అప్లై చేసుకునేందుకు అక్టోబర్ 4 వరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. ఆ విద్యార్థిని గతంలో ఆంధ్రాలో చదివి తెలంగాణలో ఎంబిబిఎస్ చేయటం వల్ల ఆంధ్రప్రదేశ్లో 15శాతం నాన్ లోకల్ కోటకు అర్హురాలు. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ నిబంధనల ప్రకారం స్థానిక ధ్రువపత్రం కోసం తల్లిదండ్రుల తరుపున తహశీల్దార్ కార్యాలయంలో సంప్రదించగా ప్రస్తుతం మేడికొండూరు తహశీల్దార్ విద్యార్థులకు మాత్రమే నివాస ధ్రువీకరణ పత్రాలు జారీ చేస్తున్నామని, తమ తల్లిదండ్రులకు నివాస ధ్రువీకరణ పత్రాలు జారీ చేసేందుకు అనుమతులు లేవని నిరాకరించారు. దీంతో తాము ఏం చేయాలో పాలుపోని స్థితిలో ఉన్నారు. అధికారులు ఎలాగైనా ధ్రువపత్రం ఇప్పించి తమ కుమార్తె చదువుకోవడానికి అవకాశం కల్పించాలని కోరుతున్నారు.

పరిశుభ్రతకు ప్రజలందరూ సహరించాలి : కమిషనర్

ప్రజాశక్తి-తాడేపల్లి

స్వచ్ఛతా హి సేవా -2024 లో భాగంగా ఎంటిఎంసి ఆధ్వర్యంలో తాడేపల్లి ఆంధ్రరత్న కట్ట, తాడేపల్లి మెయిన్ రోడ్డులో సోమవారం పరిశుభ్రతా కార్యక్రమాలను నిర్వహించారు. స్వీపింగ్ మెషిన్‌తో రోడ్లను శుభ్రం చేశారు. డ్రైన్లలో పూడికతీత తీశారు. డంపింగ్ యార్డులో ఉన్న చెత్తను ఎత్తి వేసి బ్లీచింగ్ చల్లారు. గార్బేజ్ డంపులను, కాలువలు, హైవే రోడ్లకు ఇరువైపులా రోడ్లను శుభ్రం చేసి కలుపు మొక్కలు తొలగించారు. ఈ సందర్భంగా ఎంటిఎంసి కమిషనర్ అలీం బాషా మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కోసం స్వచ్ఛత హి సేవలో భాగంగా గత పది రోజులుగా నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. వ్యక్తిగత శుభ్రత ఎంత ముఖ్యమో ఇల్లు, పరిసరాల పరిశుభ్రత అంతే ముఖ్యమని తెలిపారు. స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో పరిశుభ్రత పై ప్రజలందరికి అవగాహన కల్పిస్తామన్నారు.

బీకాం అభ్యర్థులకు ఉద్యోగాలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు బి.కాం క్వాలిఫైడ్ అభ్యర్థులు 20 మందికి గుంటూరు నగరపాలక సంస్థ వార్డ్ సచివాలయాల్లో సూపర్ న్యూమరీ పోస్ట్ ల్లో వార్డ్ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్యదర్శులుగా నియమించారు. ఈమేరకు కమిషనర్ పులి శ్రీనివాసులు సోమవారం వారికి నియామక ఉత్తర్వులు ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం బి.కాం అర్హత కలిగి, వార్డ్ సచివాలయ కార్యదర్శుల పోటీ పరీక్షల్లో ఉతీర్ణులై పోస్ట్ లు దక్కని వారికి ప్రత్యేకంగా సూపర్ న్యూమరీ పోస్ట్ లు సృష్టించి పోస్టింగ్ ఇవ్వాలని ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. అందులో భాగంగా కార్పొరేషన్‌కు

34 పోస్ట్ లు మంజూరు చేసిందని, 20 మంది అభ్యర్థులు సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ కు హాజరయ్యారని తెలిపారు. సోమవారం వారికి వార్డ్ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్యదర్శులుగా అపాయింట్మెంట్ ఉత్తర్వులు అందుకున్న వారు ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత పారదర్శకంగా అందించేందుకు కషి చేయాలని కోరారు. అదనపు కమిషనర్ సిహెచ్.ఓబులేసు, డిప్యూటీ కమిషనర్లు సిహెచ్.శ్రీనివాస్, డి.శ్రీనివాసరావు, మేనేజర్ ప్రసాద్, ఉపా సెల్ పిఓ వేణుబాబు తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు విరాళాలు

ప్రజాశక్తి-తాడేపల్లి : వరద బాధితులను ఆదుకునేందుకు రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌ను ఉండవల్లి లోని ఆయన నివాసంలో సోమవారం పలువురు ప్రముఖులు కలిసి విరాళాలు అంద జేశారు. విజయవాడకు చెందిన ఇండిపెండెంట్ స్కూల్స్ మేనేజ్‌మెంట్స్ అసోసియేషన్ ప్రతినిధులు రూ.50 లక్షలు, అనంతపురానికి చెందిన కేఎమ్ షకీల్ సఫి నేతృత్వంలో ఏపీ వక్ఫ్ ఇన్‌స్టిట్యూషన్స్, ముతవల్లీస్ అండ్ మేనేజింగ్ కమిటీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు రూ.7.86 లక్షలు, తెనాలి పిడపర్తిపాలెంకు చెందిన అరుణోదయ మహిళా గ్రూప్ ఆధ్వర్యంలో రూ.1.21 లక్షలు, మచిలీపట్నంకు చెందిన ఎం.ధనలక్ష్మి రూ.లక్ష, అనంతపురానికి చెందిన గుండిగ నాగరాజు రూ.10 వేలు విరాళంగా అందజేశారు.

మిర్చి నిల్వలు

బ్యాగులు

మిర్చి దిగుమతి	: 52,124
మిర్చి ఎగుమతి	: 45,264
మిర్చి నిల్వ	: 27,326

మిర్చి ధరలు

రూపాయలలో

334	8,500 - 16,000
నెం.5	9,000 - 14,000
273	9,000 - 13,500
341	9,000 - 17,000
	నాన్ ఎసి
తేజ	0,000 - 18,600
బడిగి	10,000 - 15,300
దేవనూరు డీలక్స్	9,500 - 16,000
తాలుకాయలు	5,000 - 11,000
	ఎసి
334	9,000 - 16,000
నెం.5	10,500 - 15,000
273	11,000 - 11,000
341	9,000 - 16,000
సూపర్ 10	11,200 - 15,500
తేజ	9,500 - 18,500
బడిగి	9,500 - 14,000
దేవనూరు డీలక్స్	13,000 - 13,500
తాలుకాయలు	5,200 - 10,500

In the court of the Prl. Senior Civil Judge, Tenali
E.A. 9/24 OS 3/1999 EP 67/2016
Between :
Dhulipalla Rajyalakshmi (died) & others .... DHR / Petitioner
Thamerisa Rajagopalacharlu (died) & others .... JDr/Respondents
పేపరు ప్రకటన
R6) Thamirisa Vijaya Lakshmi
W/o Late Krishnacharlu, R/o D.No. 6-4-49, Ganganamma pet, Tenali.
R7) Thamirisa Raghu Trivedi
S/o Late Krishna Charlu R/o D.No. 6-4-49, Ganganamma pet, Tenali.
R8) Thamirisa Murali Krishna
S/o Late Krishna Charlu, R/o D.No. 6-4-49, Anjaneya Panthulu Street, Ganganamma pet, Tenali.
పై నెంబరు దావా OS 3/1999 EP 67/2016 E.A. 9/24 లో కోర్టు నుండి, పోస్టు నుండి ఎన్నిసార్లు సమనులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున కోర్టువారు ప్రజాశక్తి దినపత్రికలో ప్రచురించవలసినదిగా ఆర్డరు వేసి వున్నారు. కావున R6, R7, R8 లకు ఈ పేపరు ద్వారా సమనులు పంపుచున్నాము. కావున ది. 21-10-2024న ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, అడ్వకేటు గారి ద్వారా గానీ హాజరయి ఆక్షేపణలు తెలియచేసుకోవలెను. లేనియెడల మీ పరోక్షముగా తీర్మానించెదరని తెలియజేయడమైనది.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)
వాయిదా : 21-10-2024 ఇట్లు
సి.వెంకటరామయ్య,
అడ్వకేట్, గుంటూరు.

నోటీసు ప్రకటన
మహారాజశ్రీ నరసరావుపేట ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
H.M.O.P.NO.63/2024.
Between:
ఉప్పలపాటి శ్రీనివాసు ... పిటిషనర్
వర్సెస్
ఉప్పలపాటి అనంతలక్ష్మీ ... రెస్పాండెంట్
To:
ఉప్పలపాటి అనంతలక్ష్మి, W/o.శ్రీనివాసరావు, డోర్ నెం.4-352/1, పండరిపురం, 2వ లైన్, చిలకలూరిపేట, చిలకలూరిపేట మండలం & J.C.J.C.
పై నెంబర్ పిటిషనులోని రెస్పాండెంట్ కి ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినను గ్రామంలోనె వుండి కుడా తీసుకోనని కారణంగా మీకు పేపర్ పబ్లికేషన్ ద్వారా నోటీసు నిమిత్తం ది.24.10.2024 వ తేదిన వాయిదా అయి వున్నది. ఆ రోజున మీరు ఉదయం 10.30 ని..లకు పై కోర్టు వారి యెదుట మీరు స్వయంగా కానీ, అడ్వకేట్ గారి ద్వారా కాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోనవలెను లేని యెడల పరోక్షమందు తీర్మానించబడును.
వాయిదా : 24-10-2024
బి.సలీం,
పిటిషనర్ తరపు అడ్వకేట్,
అడ్వకేట్, నరసరావుపేట.

మహారాజశ్రీ తెనాలి ప్రిన్సిపల్ సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
O.S. No. 357/2015
బిట్వీన్ :
Gummadi Jyothi Lakshmi .... వాది
ఎదిరి
Kurra Bharathi and others ....ప్రతివాదులు
To,
D7 : Ravella Udaya Lakshmi, W/o Sambaiah, D.No. 4-57, Kuchipudi Village, Amarthaluru Mandal, Guntur district.
పై నెంబరులో వాది మీపై సదరు కోర్టులో డిక్లరేషన్ కొరకు దావా దాఖలు చేసి యున్నందున మీ హాజరు నిమిత్తం ది. 14-10-2024వ తేదీకి వాయిదా వేసివున్నారు. సదరు వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, మీ తరఫు న్యాయవాది ద్వారా గానీ శ్రీ కోర్టువారి యెదుట హాజరై మీ ఆక్షేపనలు తెలుపుకొన వలెను. లేనియెడల సదరు దావాను మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)
వాయిదా : 14-10-2024
శ్రీ కొరటాల నరసింహారావు,
వాది తరఫు అడ్వకేట్, తెనాలి
సెల్ నెం. **98486 11435.**

IN THE COURT OF HON'BLE Xth JUDICIAL MAGISTRATE OF FIRST CLASS AT:: HYDERABAD
CRL.M.P.No. 1507 OF 2024
IN
STC.N.I. 2492 OF 2022
BETWEEN:
M/s.Genome Agritech Private Limited ...Petitioner/Complainant
AND
M/s. Hasina Traders and another ...Respondent/Accused No.1 & 2
PROCLAMATION REQUIRING THE APPEARANCE OF A PERSON ACCUSED U/s.82 of Cr PC
Whereas the complaint has been made before Xth Judicial Magistrate of First Class. At: Hyderabad that (1.M/s.Hasina Traders, D.No. 6-111/1, Madhava Bazar, Market Road, Rajam, Srikaku)lam, Andhra Pradesh-532127, Rep.by its Proprietor Sri Bhuri Saheb Shaik and (2). Sri Bhuri Saheb Shaik S/o Chandharam Jani Shaik, Proprietor of M/s.Hasina Traders, R/o.6-55, Madala, Guntur, Andhra Pradesh-522403, has committed the offence of U/s.138 of NI Act, punishable under the said section and it has been returned to a warrant of arrest thereupon issued that the said Sri. Bhuri Saheb Shaik, cannot be found and whereas it has been shown to the satisfaction of the court that the said Sri. Bhuri Saheb Shaik, as absconded (or is concealing himself to avoid the execution of the said Warrant).
Proclamation is hereby made that the above said respondent/absconding accused i.e. Sri.Bhuri Saheb Shaik, is required to appear **at 10.30 A.M., before the Hon'ble Xth Judicial Magistrate of First Class, At:Manoranjan Complex, Hyderabad** to answer the said complaint on the **4th day of November, 2024.**
//By order of the Court//
Sd/
Xth J.M.F.C
At: Hyderabad

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL CIVIL JUDGE (JUNIOR DIVISION) AT CHILAKALURIPETA
I.A No. 1095 of 2019
in
O.S. No. of 2016
Between:-
Kapil Chit Funds Pvt. Ltd, Rep. By it's Legal Officer,Chilakaluripeta Branch, Guntur District.
...Petitioner/Plaintiff
And
Panguluri Saritha & Others
...Respondents/Defendants
Notice to Respondent No. 1
1. Panguluri Saritha, W/o. BujjiBabu, R/o. D. No: 4-5-29/38/, 3/7, Vidya Nagar, Guntur, Guntur District.
(Respondent No. 1)
Please take notice that the above Petitioner had filed for recovery of Suit amount and the Honourable Court ordered notice to you and posted the case to 04-10-2024 for your appearance. So you are here by requested to appear before the Hon'ble Principal Civil Judge (Junior Division) at Chilakaluripeta on 04-10-2024 at 10-30 A.M. in person or through your Advocate, failing which the matter will be decided in your absence.
(By order of the Hon'ble Principal Civil Judge (Junior Division) at Chilakaluripeta)
Hearing Date: 04-10-2024
T. Rama Krishna,
Advocate
Chilakaluripeta

<u>వేలం ప్రకటన</u>
మహారాజశ్రీ పర్చూరు సీనియర్ సివిల్ జడ్జ్ వారి కోర్ట్‌లో
<u>E. P. 19/2022</u>
in
<u>O.S. 3/2020</u>
Between:-
పోతిని శ్రీనివాసరావు.......డి.హెచ్.ఆర్/ పిటిషనరు
and
రాయనీడి సాంబ శివప్రసాదు
.......జే.డి.ఆర్/ రెస్పోండెంట్స్
పై నెంబర్ అమలు పిటిషనులో ఈ దిగువ తెలిపిన షెడ్యూల్ దాఖలా స్థిరాస్తులను పై కోర్ట్ వారు, విక్రయించు టకు ఉత్తరువులు ఇచ్చి, పై కోర్ట్‌లో ది.06-11-2024 తేదీన ఉదయం గం.10.30. ని. లగయాత్తు బహిరంగ వేలం వేయబడునని, ఇందు మూలముగా తెలియజేయుటమైనది. కావున వేలం పాటలో పాల్గొను దలచిన పాటదారులు హాజరు అయి పాటలో పాల్గొనవచ్చును.
<u>షెడ్యూల్:</u>
Item NO.1 : Prakasam District -Chirala S.R.O. Karamchedu Mandal-Grama Panchayat Karamchedu - Karamchedu village Survey No. 666/2- an extent of AC 1.52 cents agriculture wet land as bonded by :
East : Land of Yaralagadda Bhanu.
South : Land of jagarlaMudi MohanaRao
West : Land of Daggubati Lakshmi Narayana
North : Kalwa
D.Hr. value RS. 3,00,000/-
Ameena value RS . 7,50,000/-
Item NO.2 : Prakasam District- Chirala S.R.O. Karamchedu Mandal- Grama Panchayat Karamchedu- Karamchedu village-Survey No. 40/2 an extent of Ac.6.00 cents agriculture wet land as bonded by:
East : Panta Kaluva & Donka..
South : Rayaneedi SeethaRamaiah.
West : Perni Chinnabbai, Jagarlamudi Subbanna, etc.
North : Donka & Pantakaluva.
D.Hr. value RS . 9,00,000/-
Ameena value RS. 30,00,000/-
<u>Item NO.3</u> : Prakasam District - Chirala S.R.O. - Karamchedu Mandal-Grama Panchayat Karamchedu-Karamchedu village-Survey No. 40/2 an extent of AC 2.05 cents agricultur wet land as bounded by:
East : Panta kaluva.
South : Jagarlamudi Radhakrishna Murthy
West : Perni Chinnabbai., Jagarlamudi Subbanna. etc.
North : R.SambaSiva Prasad.
D.Hr. value RS. 3,00,000/-
Ameena value RS.. 10,00,000/-
<u>Item NO.4</u> Guntur District - Peddakakani Sub. dist - venigandla village- venigandla grama panchayat area -venegandla village survey NO. 365 / 2B- VGT-VUDA Vijayawada draft layout to file no E1 /158 /97plan - plots NO.627 and 627 A vacant site an extent of 510 square yards (426 .42 sq metres) as bounded by:
East : NO.626 ,626 A plots 76. 06 feet.
South : NO.628 plot. 60.00 feet.
West : 33 feet with road left by vendors 70.00 feet .
North : 33 ft with road .60.00feet.
D.Hr. value RS .2,00,000/-
Ameena value RS. 15,00,000/-
వేలం తేది : **06-11-2024**
ఫర్దర్ హియరింగ్ : **13-11-2024**
పర్చూరు.
ది : **28-09-2024**
// కోర్ట్ వారి ఉత్తరువుల మేరకు //
పోతిని సురేంద్ర
దగ్గుబాటి రాఘవయ్య చౌదరి
D.Hr తరపు అడ్వకేట్స్
ఫోన్: **9440121848**

శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం
మహారాజశ్రీ అడిషనల్ సివిల్‌జడ్జి (సీనియర్ డివిజన్) నరసరావుపేట
I.P. No. 37/2024
Between:
గాలం ఆదినారాయణ .... పిటీషనరు
వర్సెస్
వీరగంధం సత్యనారాయణ & అదర్స్
2) షేక్ మహమ్మద్ ఆలీ
3) గుడిపూడి ఆంజనేయులు
4) గంటా అరుణ
5) పొట్లూరి శ్రీనివాసరావు
6) కామినేని రామబ్రహ్మం
7) పత్తి శ్రీనివాసరావు
8) పులిమి రామిరెడ్డి
9) పోలు వెంకట కోటేశ్వరరెడ్డి
10) ఆలపాటి కిరణ్
11) పాశం శ్రీనివాసరెడ్డి
12) తమ్మినేని అరుణ్‌కుమార్‌రెడ్డి
13) ఇంటూరి రాజశేఖర్‌రెడ్డి
14) గోపుదేశి వీరాంజనేయులు ... రెస్పాండెంట్స్
పై నెంబరు ఇన్‌సాల్వెన్సీ పిటీషన్‌లోని రెస్పాండెంటు లకు పిటీషనర్ ఇవ్వవలసిన బాకీలు చెల్లించలేని పరిస్థితిలో వుండి సదరు పిటీషనర్ పై ఇన్‌సాల్వెన్సీ పిటీషను దాఖలు చేసినందున సదరు ఇన్‌సాల్వెన్సీ పిటీషనులో చూపబడిన రెస్పాండెంట్లు గాక ఇంకా ఎవరినా బాకీ దారులు వున్న యెడల పై కోర్టు వారి ఎదుట ది. 18-10-2024న హాజరై ఉదయం 10-30 గం.లకు ప్రత్యక్షంగా గానీ, వారి న్యాయవాది ద్వారా గానీ హాజరై వారికి గల ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల వారి పరోక్షమందు తీర్పు చెప్పబడును.
వాయిదాతేది : 18-10-2024
మామిళ్ళపల్లి శ్రీనివాసరావు,
షేక్ అఫీజున్నీసా,
ఎ.అనిల్‌కుమార్
అడ్వకేట్స్, నరసరావుపేట.
సెల్ నెం. **8919666601, 9848125114**

మహారాజశ్రీ తెనాలి అడిషనల్ సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
I.P. No. 67/2022
బిట్వీన్ :
Kadiyala Siva Nageswara Rao ...పిటీషనర్
ఎదిరి
Jaddu Kotireddy and others ....రెస్పాండెంట్స్
To,
R11 : Kuchanapudi Srinivas, S/o Sivaiah, Nazerpet, Tenali, Guntur Dist.
పై నెంబరులో పిటీషనర్ మీపై సదరు కోర్టులో ఇన్‌సాల్వెంట్ పిటీషన్ దాఖలు చేసియున్నందున మీ హాజరు నిమిత్తం ది. 15-10-2024వ తేదీకి వాయిదా వేసివున్నారు. సదరు వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, మీ తరఫు న్యాయవాది ద్వారా గానీ శ్రీ కోర్టువారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనియెడల సదరు పిటీషన్‌ను మీ పరోక్షమున విచారించి తీర్మానించ బడును.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)
వాయిదా : 15-10-2024
ఎం.పి. భీమేశ్వర్,
పిటీషనర్ తరఫు అడ్వకేట్, తెనాలి
సెల్ నెం. **9133331157**

నోటీసు
మహారాజశ్రీ నరసరావుపేట అదనపు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) కోర్టు
I.P. No. 16/2023
జమ్ముల ప్రభాకరరావు .... పిటీషనరు
వర్సెస్
మల్లాది నాగేశ్వరరావు & వగైరాలు ... రెస్పాండెంట్స్
To:
R11 : మద్దినేని సుజాత, తండ్రి : పుల్లయ్య, నివాసం : విజయసాయి అపార్ట్‌మెంట్, ప్రకాష్‌నగర్, నరసరావుపేట, పల్నాడుజిల్లా.
సదరు పై పిటీషన్‌లో పిటీషనర్ మీకు కోర్టుద్వారా ఎన్నిసార్లు నోటీసు పంపించిననూ మీరు నోటీసు తీసుకోని కారణంగా ఈ కోర్టువారు మీకు పత్రికా ముఖంగా తెలియజేయవలెనని ది. 16-10-2024కు మీకు నోటీసు నిమిత్తం వాయిదా వేసియున్నారు. కావున ది. 16-10-2024 ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి ఎదుట మీరు స్వయంగా గానీ, మీ న్యాయవాది ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొన గలరు. లేనియెడల సదరు పిటీషన్‌ను మీ పరోక్షమునందు తీర్మానించెదరు.
కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం
వాయిదాతేది : 16-10-2024
కె.ఆనంద్‌కుమార్,
న్యాయవాది, నరసరావుపేట.
సెల్ నెం : **9700375409**

పని భద్రత కోసం కార్మికుల ధర్నా

ప్రజాశక్తి-పిడుగురాళ్ల : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన వివిధ స్కీముల్లో పని చేస్తున్న కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని సిఐటియు డిమాండ్ చేసింది. ఈ మేరకు కార్మికులు సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని బంగ్లా సెంటర్ నుండి అంబేద్కర్ బొమ్మ వరకు ర్యాలీ అనంతరం ధర్నా చేశారు. సిఐటియు మండల కార్యదర్శి టి.శ్రీనివాసరావు మాట్లాడుతూ వివిధ శాఖల్లో ఏళ్ల తరబడి పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను ప్రభుత్వాలు విస్మరిస్తున్నాయన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. వరదల సందర్భంగా విజయవాడలో ప్రత్యేకంగా పని చేసిన పారిశుధ్య కార్మికులకు అనతనం ఒకనెల వేతనం ఇవ్వాలన్నారు. యూనిఫాం తోపాటు కుట్టుకూలి రూ.1200 ఇవ్వాలని, చనిపోయిన కార్మికుల పరిహారం, వారి స్థానంలో కుటుంబంలో ఒకరి ఉద్యోగం ఇవ్వాలని కోరారు. సబ్బులు, నూనెలు, చెప్పులు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో కార్మికులు ఎ.శ్రీనివాసరావు, నల్గొండ వెంకటేశ్వర్లు, శ్యాంకోటి, కృష్ణవేణి, సిహెచ్.పద్మ, మేరీ, అనూష, మణి, పరమేశ్వరరావు, గ్లోరీ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మాచర్ల : ఒకే దేశం-ఒకే ఎన్నిక అంటున్న ప్రధాన మోడీ ఒకే పని చేసే కార్మికులకు ఇచ్చే వేతనాల్లో వ్యత్యాసాన్ని ఎందుకు విస్మరిస్తున్నారని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని సిఐటియు నాయకులు బి.మహేష్ డిమాండ్ చేశారు. హక్కుల దినోత్సవం సందర్భంగా దేశ వ్యాప్త ఆందోళనలో భాగంగా మాచర్లలో సిఐటియు ఆధ్వర్యంలో పురపాలక శాఖ కార్యాలయంలో సోమవారం ఆందోళన చేశారు. మున్సిపల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు రమణ, కార్మికులు పాల్గొన్నారు.

విజేతలుగా విశాఖ, చిత్తూరు. గుంటూరు జట్లు

ముగిసిన రాష్ట్రస్థాయి ఖోఖో, ఫుట్‌బాల్, బాల్‌బ్యాడ్మింటన్ పోటీలు

ప్రజాశక్తి - వినుకొండ : స్థానిక లయోలా హైస్కూల్లో జరుగుతున్న అండర్-17 రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు సోమవారం ముగిశాయి. ఖోఖోలో విశాఖ జట్టు విజేతగా నిలవగా, రన్నరప్ స్థానాన్ని అనంతపురం దక్కించుకుంది. ఫుట్‌బాల్‌లో వైఎస్ఆర్ కడప విజయం సాధించగా చిత్తూరు జట్టు రెండో స్థానంలో నిలిచింది. బాల్‌బ్యాడ్మింటన్‌లో గుంటూరు జిల్లా జట్టు గెలుపొందింది. విజేతలకు బహుమతులను ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ ప్రతి స్కూల్లో ఆట వస్తువులుండేలా రాష్ట్ర ప్రభుత్వం నిధులిస్తోందన్నారు. పాఠశాలల్లో క్రీడా స్థలాల కోసం కేంద్ర ప్రభుత్వం రూ.5 లక్షలు ఇస్తోందన్నారు. క్రీడల్లో రాణించిన విద్యార్థులకు మంచి భవిష్యత్ ఉంటుందని, రెండు శాతం రిజర్వేషన్ కూడా లభిస్తుందని చెప్పారు. అయితే దీన్ని 4 శాతానికి పెంచేందుకు ప్రభుత్వం ఆలోచిస్తోందన్నారు. శావల్యాపురం మండలం కనమర్లపూడికి చెందిన బసవరా ట్రిబుల్ ఐటీ సీటును స్పోర్ట్స్ కోటాలో సాధించారని తెలిపారు.

వార్డెన్ లైంగికదాడి చేసి రెండేళ్లయినా చర్యల్లేవు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

బాధ్యతతో పనిచేసి గ్రీవెన్స్‌కు అర్జీలను సత్వరమే పరిష్కరించాలని అధికారులను పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు ఆదేశించారు. పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కారం వేదిక (గ్రీవెన్స్)లో ప్రజల నుండి 101 వినతులను కలెక్టర్‌తోపాటు జాయింట్ కలెక్టర్ సూరజ్, జిల్లా రెవెన్యూ అధికారి వినాయకం స్వీకరించారు.

బాలికపై లైంగిక దాడి చేసిన హాస్టల్ వార్డెన్‌పై రెండేళ్లయినా చర్యల్లేవని తల్లి ఫిర్యాదు

బాలికపై లైంగిక దాడి జరిగి రెండేళ్లవుతున్నా నిందితులపై చర్యలు తీసుకోలేదని బాధిత బాలిక తల్లి వాపోయారు. గిరిజన సంఘాల నాయకులతో కలిసి విన్నవించిన ఆమె మాట్లాడుతూ మాచర్ల మండలం ఎత్తిపోతల ఏడవ మైలు గిరిజన ఆశ్రమ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న తమ కుమార్తెపై వార్డెన్ యద్దనపూడి శ్రీనివాసరావు 2022లో లైంగిక దాడి చేశాడని, దీనిపై మాచర్ల పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసిన పోలీసులు తదనంతర చర్యలు మాత్రం తీసుకోలేదని అన్నారు. జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి వరలక్ష్మి, ఇతర అధికారులు అండదండలతో వార్డెన్ తప్పించుకు తిరుగుతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు.

అన్నంలో కూతురే ఎలుకల మందు పెట్టింది

తనకు ముగ్గురు కుమార్తెలు కాగా 10 ఎకరాల పొలాన్ని సమానంగా పంచి ఒక ఎకరా తన పేరిట పెట్టుకున్నానని, పెద్ద కుమార్తె వద్ద ఉంటున్నానని ఈపూరు మండలం గుండేపల్లికి చెందిన వృద్ధురాలు చింతా రాఘవమ్మ ఫిర్యాదు చేశారు. తన పేరిట ఉన్న 1.70 ఎకరాల పొలాన్ని పెద్ద కుమార్తె ముంద్రు సీతమ్మ రెవిన్యూ అధికారుల సహాయంతో కాజేసిందని, ఇదేమని ప్రశ్నిస్తే అన్నంలో ఎలుకల మందు పెట్టి దాడి చేసిందని వాపోయారు. తన కూతురుకు సహకరించిన రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

పింఛను కోసం వేడుకోలు

వృత్తిరీత్యా ఎలక్ట్రిషన్ అయినా కరోనా సమయంలో పనులు దొరక రేకుల షెడ్డు బిగించే పనికి వెళ్లానని, పని చేస్తున్న క్రమంలో 20 అడుగుల ఎత్తు నుంచి కింద పడిపోవడంతో కాళ్లు, చేతులు విరిగాయని మూడేళ్ల నుండి అనేకసార్లు ఆపరేషన్లు చేయడంతో కాలు, చెయ్యి పనిచేయడం లేదని చిలకలూరిపేట పట్టణం మద్ది నగర్‌కు చెందిన కవలబాబు చెప్పారు. వృద్ధాప్యంలో ఉన్న తల్లి, కుటుంబ పోషణ భారంగా మారిన నేపథ్యంలో తనకు వికలాంగ పింఛను మంజూరు చేయాలని వేడుకున్నారు.

బిల్లులు మంజూరు చేయడం లేదు

మనబడి నాడు-నేడు పథకంలో భాగంగా రొంపిచర్ల మండలం కర్లకుంటలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో రూ.1.50 లక్షలతో వంట గది నిర్మాణం పూర్తి చేసినా బిల్లులు మాత్రం 50 శాతం చెల్లించారని, మిగతా ఇవ్వకుండా అధికారులు ఇబ్బందులు పెడుతున్నారని అదే గ్రామానికి చెందిన లింగా హనుమంతరావు ఫిర్యాదు చేశారు. త్వరితగతిన బిల్లు మంజూరు చేయించాలని కోరారు.

దోబీ ఘాట్ కబ్జాపై ఫిర్యాదు

దోబీ ఘాట్ కబ్జా చేసి అక్రమ నిర్మాణాలకు పాల్పడుతున్న ములకలూరు అగ్రహారానికి చెందిన సాధినేని రాంబాబుపై చర్యలు తీసుకోవాలని రజక సేవా సంఘం మహిళా అధ్యక్షులు దుర్గా పార్వతి, ప్రచార

కార్యదర్శి నారాయణ ఫిర్యాదు చేశారు. నరసరావుపేట పట్టణంలోని డాక్టర్ కోడెల శివప్రసాదరావు స్టేడియం వెనుక వైపు సర్వే నెం.1813/15ఎ లో 1982 లో అప్పటి జిల్లా కలెక్టర్ దోబీ ఘాట్‌కు తమకు అనుమతులు మంజూరు చేశారని, దోబీఘాట్‌కు చెందిన 40 సెంట్ల స్థలంలో 12 సెంట్లకు పైగా రాంబాబు కబ్జా చేశారని చెప్పారు. దీనిపై ప్రశ్నిస్తే చేతనైంది చేసుకోవాలంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారని చెప్పారు.

ఎనిమిది నెలలుగా వేతనాలు ఇవ్వలేదు

నరసరావుపేట మున్సిపాలిటీలో 8 ఏళ్ల నుండి నగర దీపికలుగా పనిచేస్తున్నామని, తమకు గౌరవవేతనం పేరుతో రూ.3500 మాత్రమే ఇస్తున్నా దాన్ని కూడా ఎనిమిది నెలలుగా చెల్లించకుండా మున్సిపల్ అధికారులు ఇబ్బంది పెడుతున్నారని నగర దీపికలు ఫిర్యాదు చేశారు. దీనిపై అధికారులు, ప్రజా ప్రతినిధులను కలిసినా పట్టించుకోవడం లేదన్నారు. 12 ఏళ్ల క్రితం ఏర్పడిన నగర దీపికల వ్యవస్థలో వార్డుకు ఇద్దరు చొప్పున నరసరావుపేట పట్టణంలో 70 మందికి పైగా పనిచేస్తున్నామని, తడి-పొడి చెత్తను వేరు చేయించడంతోపాటు పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్నచోట మున్సిపల్ పారిశుధ్య కార్మికులతో శుభ్ర చేయించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. తమ ఉద్యోగాలకు భద్రత కల్పించి వేతనం రూ.6 వేలు ఇవ్వాలని కోరారు.

రూ.కోట్ల పనులు ఎక్కడ జరిగాయో తెలియదు

- ఇకనైనా పద్ధతులు మారాలని కోరిన కౌన్సిలర్
- టిడ్కో ఇళ్లు వద్దనుకున్న వారికి నగదు తిరిగివ్వాలని ప్రభుత్వానికి రాస్తాం
- సమస్యలన్నీ ఒకేసారి పరిష్కారం కావు : చైర్మన్ నరసింహారావు

ప్రజాశక్తి - మాచర్ల

మాట్లాడుతున్న చైర్మన్

మాచర్ల మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో కౌన్సిల్ హాల్‌లో చైర్మన్ పోలూరి నరసింహరావు అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. కౌన్సిలర్ షేక్ సుభాని మాట్లాడుతూ కోట్లాది రూపాయల పనులు జరిగినట్లు ఎజెండాలో చూస్తున్నా అవి ఎక్కడ జరిగాయో తెలియదన్నారు. ప్రస్తుత కౌన్సిల్‌లో అయిన కాంట్రాక్ట్ కమిటీ, ప్యానల్ కమిటీ వేసి అన్ని అంశాలు పారదర్శకంగా చూపుదామన్నారు. తరుచుగా ఎజెండాలో ర్యాటిఫికేషన్లు పెట్టవద్దని కోరారు. ముందుస్తు ఆలోచనలతో కేటయింపులు కాకుండా టెండర్లు పిలిచే పద్ధతి రావాలన్నారు. ఆవుట్‌సోర్సింగ్ వర్కర్స్ ఎంత మంది? వారిలో పనులు చేసే వారు ఎంతమంది? పనులు చేయకుండా నెలసరి జీతాలు తీసుకునే వారు ఎందరున్నారు? అంటు ప్రశ్నించారు. పనులు చేయకుండా జీతాలు తీసుకునే వారిని తొలగించాలని కోరారు. కోవిడ్ టైమ్‌లో తీసుకున్న ఆవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను తొలగించాలని కోరారు. రామాటాకీస్ వద్ద కల్వర్టు ఏర్పాటు చేయాలన్నారు. ఇది మంచి ప్రభుత్వ కార్యక్రమం మున్సిపాలిటీ తరపున నిర్వహించి, వ్యయం మున్సిపల్ ఖాతాలో రాసి కౌన్సిలర్లకు మాత్రం ఆహ్వానం లేదన్నారు. కౌన్సిలర్ ముదిశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ అవసరాన్ని బట్టి పనులు త్వరగా చేసేందుకు ర్యాటిఫికేషన్స్ అమలు చేస్తామన్నారు. మరో కౌన్సిలర్ గట్ల అరుణకుమారి మాట్లాడుతూ పట్టణంలో 3 అర్బన్ హెల్త్ సెంటర్లుంటే అక్కడ డాక్టర్లు లేరని గుర్తు చేశారు. పట్టణంలో విపరీతంగా వైరల్ ఫీవర్స్ ఉన్నాయన్నారు. మలేరియా, టైఫాయిడ్‌తో ప్రజలు ఇబ్బంది పడుతున్నట్లు వివరించారు. ఫాగింగ్ చేయించాలన్నారు. కౌన్సిలర్ మదార్‌సాహెబ్ మాట్లాడుతూ పట్టణంలో ప్యాచ్‌వర్క్స్ కూడా జరగలేదన్నారు. ప్రభుత్వ వైద్యశాల వద్ద ఉన్న షాపింగ్ కాంప్లెక్స్ అద్దెలను రాబట్టమని కోరారు. టిడ్కో ఇళ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయించేందుకు చొరవ తీసుకోవాలన్నారు. మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసింహారావు మాట్లాడుతూ గుడ్ మార్నింగ్ కార్యక్రమంతో పట్టణంలో పారిశుధ్య పనులను ప్రతిరోజూ తెల్లవారుజాము నుండి పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. ఆవుట్‌సోర్సింగ్ క్రింద కోవిడ్ హయాంలో తీసుకున్న వారు ప్రస్తుతం పనిలో లేరన్నారు. త్వరలో రామాటాకీసు వద్ద కల్వర్టు ఏర్పాటు చేస్తామన్నారు. టిడ్కో ఇళ్ళు వద్దని తెలియజేసిన వారికి నగదు వాపసు ఇవ్వాలని, గత ప్రభుత్వానికి లేఖలు రాశామని, ప్రస్తుత ప్రభుత్వానికి కూడా రాస్తామని తెలిపారు. చాలా సమస్యలు ఉన్నాయని అన్ని ఒకే రోజు పరిష్కారం కావన్నారు. ఇదిలా ఉండగా పట్టణ ప్రధాన కాల్వల్లో పూడిక తొలగింపు, వాటర్ ట్యాంకర్స్ ద్వారా శివారు కాలనీలకు నీరు తరలించటం తదితర అంశాలకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. సమావేశంలో కమిషనర్ నాగేశ్వరరావు, డిఇ మధుసూదన్‌రావు, ఎఇ ఆదిత్య పాల్గొన్నారు.

10 గంటల్లోపు పింఛన్ల పంపిణీ : కలెక్టర్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : మంగళవారం చేపట్టే సామాజిక పింఛన్లను తెల్లవారుజామున 4 గంటల నుండి ప్రారంభించి 10 గంటల్లోపు పూర్తి చేయాలని అధికారులను పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు ఆదేశించారు. నరసరావుపేటలోని కలెక్టరేట్ నుండి మండల ప్రత్యేకా ధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, తహశీల్దార్లు, ఇతర అధికారులతో కలెక్టర్ సోమవారం సమీక్షించారు. లబ్ధిదారుల జాబితా ప్రకారం రూట్ మ్యాప్‌ను రూపొందించుకొని ప్రణాళికబద్ధంగా పంపిణీ చేపట్టాలన్నారు. బయట ప్రాంతాల్లో ఉంటున్న వారికి ముందుగానే ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చి వారు అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. అధికారులు కంట్రోల్ రూమ్‌లను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని సూచించారు.

పట్టభద్రుల ఓటర్ల నమోదుకు ఏర్పాట్లు

అధికారులతో కలెక్టర్ నాగలక్ష్మీ సమీక్ష

ఉమ్మడి గుంటూరు, కృష్ణా జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గంలో ఎమ్మెల్సీ ఎన్నికలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ఉమ్మడి కృష్ణా, గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గ శాసన మండలి ఎన్నికలలో ఓటర్లుగా చేరేందుకు ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాల మేరకు పట్టభద్రులంతా ఓటర్లుగా నమోదు చేసుకోవాలని రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ కోరారు. సోమవారం కలెక్టరేట్ నుంచి ఆమె ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల రెవెన్యూ అధికారులు, ఆర్‌డివోలు, తహశీల్దార్లతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఎస్ నాగలక్ష్మీ మాట్లాడుతూ ఉమ్మడి కృష్ణా, గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గ ప్రస్తుత ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు పదవీకాలం వచ్చే ఏడాది మార్చి 29తో ముగుస్తుందని ఈమేరకు ఎన్నికలను నిర్వహించేందుకు ఓటర్ల జాబితాల రూపకల్పనకు నోటిఫికేషన్ జారీ చేసినట్టు వివరించారు. సెప్టెంబరు 30 నుంచి నవంబరు 6వ తేదీ వరకు ఓటర్లుగా చేరేందుకు అవకాశం ఉందన్నారు. పట్టభద్రుల నియోజకవర్గంలో ఓటర్ల జాబితాకు సంబంధించి అక్టోబరు 16, 25 తేదీలలో మరోసారి పబ్లిక్ నోటీసు జారీ చేస్తామన్నారు. నవంబరు 20 వ తేది ఓటర్ల జాబితా డ్రాఫ్టును రూపొందిస్తామని 23న ముద్రిస్తామన్నారు. డ్రాఫ్ట్ ఓటరు జాబితాపై డిసెంబరు 9 వరకు అభ్యంతరాలు స్వీకరించి. డిసెంబరు 25 నాటికి పరిష్కరించి తుది ఓటరు జాబితా తయారు చేస్తామన్నారు. డిసెంబరు 30న జాబితా ప్రచురిస్తామన్నారు. పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికలకు సంబంధించి గతంలో ఉన్న ఓటరు జాబితాను పరిగణలోకి తీసుకోరని, అందువలన ప్రతి ఒక్కరు నూతనంగా ఓటు కోసం ఖచ్చితంగా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. ఉమ్మడి కృష్ణా, గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గ ఎం ఎల్ సి ఎన్నికలకు ఎలక్ట్రోల్ రిజిస్ట్రేషన్ అధికారిగా గుంటూరు జిల్లా రెవెన్యూ అధికారి ఉంటారని, అసిస్టెంట్ ఎలక్ట్రోల్ అధికారిగా ఈ జాలాల్లోని సబ్ కలెక్టర్లు, రెవెన్యూ డివిజన్ అధికారులు,తహశీల్దార్లు ఉంటారన్నారు. వీరితో పాటు పట్టభద్రుల ఓటు నమోదుకు సంబంధించి దరఖాస్తుదారుల గ్రాడ్యుయేషన్ సర్టిఫికేట్లను అటెస్టేషన్ చేయటానికి డిజిగ్నేటెడ్ అధికారులుగా ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, డిప్యూటి కమిషనర్లను, అదనపు డిజిగ్నేటేడ్ అధికారులుగా ప్రభుత్వ కళాశాలల ప్రిన్సిపాల్స్, ఈవోపీఆర్డీలు, పోస్ట్ మాస్టర్లు, గజిటేడ్ అధికారులను గుర్తించామన్నారు. పట్టభద్రుల నియోజకవర్గం ఎన్నికలకు ఓటరుగా నమోదు కావటానికి 2021 నాటికి గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన వారు అర్హులవుతారన్నారు. సాధారణ డిగ్రీలతో పాటు, ఇంటర్ తరువాత డిప్లొమో చేసిన వారు ఓటరుగా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన వారు ఫారం-18 ద్వారా ఓటరుగా నమోదు చేసుకోవచ్చని, ఎన్నికల సంఘం వెబ్ సైట్ లోని ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకునే వీలు ఉందన్నారు. ఓటరు నమోదుకు తక్కువగా సమయం ఉన్నందున వచ్చిన దరఖాస్తులను ఏఈఆర్వోలు ఎప్పటికప్పుడు సక్రమంగా క్షేత్రస్థాయిలో వెరిఫికేషన్ చేయించి ఎలక్ట్రోల్ రిజిస్ట్రేషన్ అధికారికి అందించాలన్నారు. ఓటు నమోదుకు సంబంధించి ఫారం - 18 దరఖాస్తులు 1,50,000 ఇప్పటికే ప్రింట్ చేయటం జరిగిందని, వీటిని ఏఈర్వోలకు అందించటం జరుగు తుందన్నారు. ఒకే కుటుంబానికి సంబంధించినవి, ఒకే సంస్థలో పనిచేసే వారికి సంబంధిచిన దరఖాస్తులను మాత్రమే బల్క్ గా తీసుకోవటానికి అనుమతించాలన్నారు. గతంలో జరిగిన పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికలలో దాదాపు 2.50,000 మంది ఓటరుగా నమోదు అయ్యినందున ప్రస్తుతం అంతకంటే ఎక్కువగా కనీసం 3,50,000 మందిని ఓటర్లుగా నమోదు చేసే లక్ష్యంతో ఏఈఆర్వోలు క్షేత్రస్థాయిలోవిస్తత స్థాయిలో అర్హత ఉన్న ఓటరుకు అవగాహన కల్పించి, ఓటరుగానమోదు చేయించాలన్నారు.

విద్యాబోధనలో ఉపాధ్యాయులకు ప్రత్యామ్నాయం లేదు

మాంటిస్సోరీలో కృత్రిమ మేథ కోర్సు ప్రారంభించిన ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, ఎమ్మెల్యే రామాంజనేయులు

మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు

ప్రజాశక్తి పెదనందిపాడు రూరల్

రాబోయే రోజుల్లో ప్రపంచ భవిష్యత్తును శాసించి, మార్చగలినటువంటి కృత్రిమ మేధా కోర్సును మొట్టమొదటిసారిగా జిల్లాలో లయన్స్ మాంటిస్సోరి (సిబిఎస్ఈ) పాఠశాలలో దాత గేరారత్నం సహకారంతో ప్రారంభించడం హర్షణీయమని పత్తిపాడు శాసనసభ్యులు బి రామాంజనేయులు, ఎమ్మెల్సీ కె లక్ష్మణరావు అన్నారు. సోమవారం కోర్సును ప్రారంభించిన అనంతం ఎమ్మెల్యే మాట్లాడుతు గతంలో మనుషులు చేసే పనులు నేడు మిషన్లుద్వారా చేస్తున్నారని, వ్యవసాయ రంగంలో మార్పులు రావాలన్నారు. అమ్మ పదంలో ఉన్న మాధుర్యం మమ్మీలో లేదన్నారు. ఉపా ధ్యాయ వృత్తి సామా న్యమైంది కాదని పలు సూచనలు చేశారు. పలు రంగాల్లో అభివృద్ధి కోసం ఎమ్మెల్సీ లక్ష్మణ రావు చేస్తున్న కృషి ప్రశంస నీయమన్నారు. పాఠశాల అభివృద్ధికి దాసరి శేషగిరిరావు చేస్తున్న కృషికి ఉపాధ్యాయులు కూడా సహకరించాలన్నారు. ఎమ్మెల్సీ లక్ష్మణరావు మాట్లాడుతూ విద్యాబోధనలో ఎంతో టెక్నాలజీ వచ్చినప్పటికీ ఉపాధ్యాయుడికి ప్రత్నమాయం కాలేక పోయిందన్నారు. ఉపాధ్యాయుల బోధనే విద్యార్థులకు వరం అన్నారు. సీబీఎస్ఈ చాలా ముఖ్యమన్నారు. ఈ పాఠశాల విద్యా బోధనలో నూతన వరవడి సృష్టించటానికి శేషగిరిరావు, నగరాజకుమారి తదితరులు చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు. విశ్రాంత ప్రిన్సిపాల్ పొన్నూరి కుటుంబరావు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో నాడు వంద సంవత్సరాల క్రితం విద్యాభివృద్ధికి పునాదివేసిన కరణం చిన్నయ్య, తేళ్ల కృష్ణమ్మ చౌదరిలతోపాటు నేడు విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న దాసరి శేషగిరి రావు ఆ స్థాయికి ఎదిగారన్నారు. అనంతరం దాత గేర రత్నంను లక్ష్మణరావు, కుటుంబరావు, పాఠశాల యాజమాన్యం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నర్రా బాలకృష్ణ, డిఎల్ఎస్ ప్రసాదు, విద్యాసాగర్ గుప్తా, వీరయ్య, ప్రిన్సిపాల్ కిరణ్ జోష్, సత్యనారాయణ, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రోబోట్ పని విధానాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రామాంజనేయులు, ఎమ్మెల్సీ

అసైన్డ్ రైతులకు వార్షిక కౌలు చెల్లించాలి

ప్రజాశక్తి-తాడేపల్లి

రాజధాని అసైన్డ్ రైతులకు పెండింగ్‌లో ఉన్న మూడు సంవత్సరాల వార్షిక కౌలు చెల్లించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని సిపిఎం రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం.రవి డిమాండ్ చేశారు. సిపిఎం పెనుమాక శాఖ మహాసభ ఎస్‌కె ఖాదర్ బాబా అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని, పెరుగుతున్న ధరలను నియంత్రించాలని కోరారు. పెరిగిన ధరలతో సామాన్యులు ఆందోళన చెందుతున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చోద్యం చూడటం తప్ప ధరలు తగ్గించేందుకు చర్యలు చేపట్టడంలేదని విమర్శించారు. పెనుమాక గ్రామంలో ఎన్నో ఏళ్లుగా కొండ పోరంబోకు, ప్రభుత్వ భూముల్లో ఇళ్లు వేసుకొని నివసిస్తున్న వారికి పట్టాలివ్వాలని కోరారు. అనంతరం పెనుమాక సిపిఎం శాఖ నూతన కార్యదర్శిగా షేక్ గని, సహాయ కార్యదర్శిగా ఎస్‌కె ఖాదర్ బాబా ఎన్నికయ్యారు. పెనుమాక టీట్కో గృహాలకు వెళ్లే రోడ్డు వర్షం వస్తే వెళ్లేందుకు వీల్లేకుండా ఉందని, రోడ్డు నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలని, కొండవీటి వాగు శాశ్వత ముంపు నివారణ చర్యలు చేపట్టాలని, మంచినీటి కోసం కృష్ణానది నుండి పైపులైన్ నిర్మాణం చేపట్టాలని, టిడ్కో గృహాల బ్యాంకు రుణాలను రద్దు చేయాలని, డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని, దళితులకు శ్మశాన స్థలం కేటాయించాలని సభలో తీర్మానించారు.

అర్హులందరూ ఓటర్లుగా నమోదు కావాలి

మాజీ మంత్రి ఆలపాటి

ప్రజాశక్తి తెనాలి

అర్హులైన పట్టభద్రులంతా తక్షణమే ఓటరుగా నమోదు కావాలని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. కృష్ణా, గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నిక వచ్చే ఏడాది మార్చిలో జరగనున్న నేపథ్యంలో ఓటర్ల నమోదు ప్రక్రియపై సోమవారం ఆయన తహశీల్దార్ కెవి గోపాలకృష్ణ, కమిషనర్ బి శేషన్న ను కలిశారు. ఓటరు నమోదు ప్రక్రియను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలపాటి మాట్లాడుతూ ఉమ్మడికృష్ణా, గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ అభ్యర్థిగా తనకు అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందరేశ్వరి, మంత్రి లోకేష్ కు కృతజ్ఞతలు తెలిపారు. గత ఎన్నికల్లో ఓటు వేశామంటూ ఎవరూ నిర్లక్ష్యం చేయకూడదని, 2021 నాటికి డిగ్రీ పూర్తి చేసిన ప్రతి ఒక్కరూ విధిగా నవంబరు ఆరు లోగా ఆన్లైన్‌లో గాని, ఆఫ్ లైన్‌లోగాని ఓటరుగా నమోదు కావాలన్నారు. పార్టీ శ్రేణులంతా ఆ దిశగా ఓటర్లను అప్రమత్తం చేయాలన్నారు. తన అభ్యర్థిత్వాన్ని బలపరుస్తున్న ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపిలు, మంత్రులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఆయన వెంట నాయకులు మహ్మద్ ఖుద్దూస్, అన్నం పిన్నారావు, కె.కనక రాంబాబు, త్రిమూర్తి, జె మహేష్, హరికృష్ణ పాల్గొన్నారు.

ప్రజా పంపిణీ వ్యవస్థలో అవకతవకలను సహించేది లేదు : తహశీల్దార్

ప్రజాశక్తి తెనాలి

ప్రజా పంపిణీ వ్యవస్థలో అవకతవకలను సహించేది లేదని తహసీల్దార్ కెవి గోపాలకృష్ణ హెచ్చరించారు. ఎండియూ ఆపరేటర్లతో సోమవారం ఆయన సమీక్ష జరిపారు. లబ్ధిదారులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా పంపిణీ జరగాలన్నారు. గతంలో బియ్యానికి బదులు నగదు చెల్లించినట్లుగా పలు ఆరోపణలు ఉన్నాయని, అలాంటి పరిణామాలను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. సమావేశంలో సి ఎస్ డి టి మూర్తి, ఎం డి యు ఆపరేటర్లు పాల్గొన్నారు

సిఎం సహాయనిధికి రూ. లక్ష వితరణ

ప్రజాశక్తి - తుళ్లూరు

అమరావతి దళిత జెఎసి,టిడిపి నాయకులు పులి చిన్నా సిఎం సహాయనిధికి లక్ష రూపాయలు అందజేశారు. సోమవారం వెలగపూడిలోని సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి లక్ష రూపాయలు అందజేశారు.ఈ సందర్భంగా చిన్నాను చంద్రబాబు అభినందించారు.

అర్హులకు ఇళ్ల పట్టాలు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలి : సిపిఎం

ప్రజాశక్తి-తాడేపల్లి

అర్హులందరికీ ఇళ్లపట్టాలు, ఇళ్లస్థలాలు ఇవ్వాలని సిపిఎం పట్టణ కార్యదర్శి బూరగ వెంకటేశ్వర్లు, నాయకులు వేముల దుర్గారావు డిమాండ్ చేశారు. గత ఎన్నికల సందర్భంగా టిడిపి ఇచ్చిన ఎన్నికల హామీల్లోని అన్ని అంశాలను అమలు చేసేందుకు మంత్రి నారా లోకేష్ పూనుకోవాలని కోరారు. బ్రహ్మానందపురం-డోలాస్ నగర్ సిపిఎం శాఖల మహాసభ ప్రకాష్‌నగర్ సిఐటియు కార్యాలయంలో గొల్లపల్లి సుంకన్న అధ్యక్షతన సోమవారం జరిగింది. బ్రహ్మానందపురం, డోలాస్ నగర్లలో సంవత్సరాల తరబడి వివిధ ప్రభుత్వ పోరంబోకు భూముల్లో నివాసం ఉంటున్న పేదల ఇళ్లకు పట్టాలు ఇవ్వాలని సభలో తీర్మానించారు. అనేక మంది వృద్ధులు వికలాంగులు, వితంతువులు, కొత్త పెన్షన్ల కోసం ఎదురుచూస్తున్నారని, వారికి అవకాశం కల్పించాలని కోరారు. అనంతరం శాఖ కార్యదర్శిగా వేసుపోగు శాస్రిని ఎన్నుకున్నారు. తొలుత సిపిఎం అఖిల భారత ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.



వరద బాధితులకు న్యాయం చేయాలి

డిప్యూటీ తహశీల్దార్‌కు వినతి

ప్రజాశక్తి-తాడేపల్లి

ఇటీవల వచ్చిన వరదలకు ఇళ్లన్నీ మునిగి ఇంట్లోని వస్తువులన్నీ కొట్టుకుపోయాయని, ప్రభుత్వం ప్రకటించిన పరిహారం కూడా తమకు అందలేదని తాడేపల్లిలోని మహానాడు, సుందరయ్య నగర్ వరద బాధితులు ఐద్వా ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయంలోని డిప్యూటీ తహశీల్దార్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. విజయవాడ లాగానే తమ ప్రాంతంలో వరదలు తీవ్ర నష్టాన్ని కలిగించాయని, అక్కడ ఇచ్చినట్టుగానే రూ.25 వేలు ఇచ్చి ఆదుకోవాలని మహిళలు కోరారు. బాధితుల గుర్తింపులో పలు లోపాలు జరిగాయని, వరదల్లో నష్టపోయిన వారికి ఇస్తానన్న పది వేలు కూడా అరకొరగా ఇచ్చారని, అది కూడా అందరికీ రాలేదని తెలిపారు. పరిహారం అందరికీ అందేలా చూడాలని కోరారు. డిప్యూటీ తహశీల్దార్ మాట్లాడుతూ లోపాలను పరిశీలించి వీలైనంత త్వరగా న్యాయం చేస్తామన్నారు. పరిహారం అందని వారి వివరాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా తాడేపల్లి పట్టణ కార్యదర్శి గిరిజ, స్థానిక కార్యదర్శి జ్యోతి, నాయకులు భ్రమరాంబ, ఉష తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సిపిఎం రూరల్, పట్టణ కార్యదర్శులు దొంతిరెడ్డి వెంకటరెడ్డి, బూరగ వెంకటేశ్వర్లు సంఘీభావం ప్రకటించారు.

బార్ వద్దే వద్దు : పచ్చటి పంట పొలాల్లో, నివాస ప్రాంతాలకు సమీపంలో ఉన్న బార్‌ను అక్కడి నుండి తొలగించాలని ఐద్వా ఆధ్వర్యంలో మహిళలు తహశీల్దార్ కార్యాలయంలో అర్జీ సమర్పించారు. ఎన్టీఆర్ కట్ట నుండి మణిపాల్‌కు వెళ్లే పంట పొలాల్లో ఏర్పాటైన బార్ వల్ల తాము పలు ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. మందు బాబుల అగడాలతో తాము విసిగిపోతున్నామని, మానసిక ప్రశాంతత కోల్పోతున్నామని వారు వివరించారు. గతంలో ఇక్కడ హత్యలు సైతం జరిగాయని, ప్రతిరోజూ గొడవలు, అల్లర్లు జరిగి తమకు నడిచే పరిస్థితి కూడా లేదని తెలిపారు. వెంటనే తగు చర్యలు తీసుకోవాలని, బార్‌ని ఇక్కడనుండి తరలించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకులు గిరిజ, ఉష, జ్యోతి, భ్రమరాంబ తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదుదారులకు సకాలంలో న్యాయం చేయాలి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట పట్టణంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్స్)లో ప్రజల నుండి 67 ఫిర్యాదులు అందగా వాటిని అదనపు ఎస్పీ జెవి సంతోష్ (అడ్మిన్) స్వీకరించారు. కుటుంబ, ఆర్థిక, ఆస్తి వివాదాలపై ఎక్కువ ఫిర్యాదులున్నాయి.

మాజీ మంత్రి రజిని వల్ల రూ.1.20 కోట్ల నష్టం

తమ కేబుల్ వ్యాపారాన్ని మాజీ మంత్రి విడదల రజిని ప్రధాన అనుచరులు కాట్రగడ్డ మస్తాన్‌రావు, ఆరేకూటి నరసారెడ్డి బెదిరించి లాక్కున్నారని చిలకలూరిపేట సిటీ కేబుల్ వ్యాపారులు ఫిర్యాదు చేశారు. 20 ఏళ్ల నుంచి తాము కేబుల్ వ్యాపారంలో ఉన్న తమపై అక్రమ కేసులు బనాయించి వ్యాపారాన్ని లాక్కున్నారని వెంకట కోటేశ్వరరావు వాపోయారు. దీనివల్ల తమకు రూ.1.20 కోట్ల నష్టం వచ్చిందని చెప్పారు.

పొలాన్ని కాజేయాలని బంధువుల కుట్ర

అనారోగ్యంతో మృతి చెందిన భర్తకు వారసత్వంగా రావాల్సిన 72 సెంట్లను భర్త సోదరుడు తన పేరిట రిజిస్ట్రేషన్ చేశారని రొంపిచర్ల మండలం విప్పర్లకు చెందిన వితంతు మహిళ రమణ ఫిర్యాదు చేశారు. మరిది తన వాటా తన అత్త గోరంట్ల బిక్కమ్మకు విక్రయించాడని, అయితే బిక్కమ్మ పొలం మొత్తం కబ్జా చేసి దౌర్జన్యం చేస్తోందని వెబ్‌ల్యాండ్‌తో అన్ని ఆధారాలున్నా, పోలీసులకు ఫిర్యాదు చేసినా న్యాయం జరగలేదని వాపోయారు.

ఇదిలా ఉండగా పెదకూరపాడు మండలం చినమక్కెనకు చెందిన గోరంట్ల వెంకటేశ్వర్లు తన ఇద్దరు కుమారులకు సమభాగాలుగా ఆస్తి పంచి ఇచ్చి, రెండెకరాలను తన పోషణ కొరకు ఉంచుకొనగా, దాని వారిపేర రాయాలంటూ పెద్ద కుమారుడు శ్రీనివాసరావు అతని భార్య ఒత్తిడి చేస్తున్నారని ఫిర్యాదు చేశారు. పొలాన్ని కౌలుకు కూడా ఇవ్వకుండా అడ్డుపడుతున్నారని చెప్పారు.

వైసిపి నాయకుడు రూ.కోటి తీసుకున్నాడు

చిలకలూరిపేటకు చెందిన గుంజి శ్రీను తలా ఒక ఎకరం ప్రభుత్వ భూమి ఇప్పిస్తానని రెవెన్యూ శాఖలో ఉన్నతాధికారులు తనకు తెలుసునని నమ్మించి 20 మంది 2022లో రూ.కోటి వసూలు చేసుకున్నాడని నరసరావుపేట పట్టణం ఒకటో వార్డు చంద్రబాబునాయుడు కాలనీకి చెందిన మల్ల పోతురాజు నాగేశ్వరరావు పలువురు ఫిర్యాదు చేశారు. పొలం ఇప్పించకుండా డబ్బులు ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నారని, చిలకలూరిపేట, నరసరావుపేట పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేసినా న్యాయం జరగలేదని చెప్పారు.

ఇదిలా ఉండగా తమ పిల్లలకు సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలిప్పిస్తాంటూ గంగాధరరావు అనే వ్యక్తి రూ.1.30 లక్షలు తీసుకున్నారని, ఉద్యోగం ఇప్పించకపోగా తమనే బెదిరిస్తున్నాడని అచ్చంపేట మండలం కస్తలకు షేక్ మౌలాలి, నబీ రసూల్ ఫిర్యాదు చేశారు.

అద్దెకుంటున్న వారు ఖాళీ చేయడం లేదు

వృత్తిరీత్యా గుంటూరులో ఉంటూ పిడుగురాళ్లలో తమకు చెందిన ఇంటిని ఐదేళ్ల క్రితం నాగరాణి, శ్రీలతలకు అద్దెకు ఇచ్చామని కొన్ని నెలల పాటు అద్దె చెల్లించి అనంతరం ఇవ్వకపోవడంతో అద్దె చెల్లించాలని లేదా ఇల్లు ఖాళీ చేయాలని అన్నామని, అయినా చేయడం లేదని పద్మజ ఫిర్యాదు చేశారు. పైగా రూ.లక్షలు ఇవ్వాలంటూ తమనే బెదిరిస్తున్నారని, దీంతో చేసేదిలేక రూ.3.25 లక్షలివ్వాడానికి పెద్దల సమక్షంలో ఒప్పందం చేసుకున్నామని, దీనిపై విచారణ జరిపి న్యాయం చేయాలని కోరారు.

ఇదిలా ఉండగా నరసరావుపేట శ్రీరాంపురంలో జామియా మసీదు పున్ణనిర్మాణం కోసం రూ.3 కోట్లవుతుందంటూ మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అనుచరులు షేక్ ఖాజావలి, షేక్ రహంతుల్లా, షేక్ సిలార్, షేక్ ఆదామ్ చందాలు వసూలు చేశారని, పనులు చేయకుండా, లెక్కలు చూపకుండా జాప్యం చేస్తున్నారని పలువురు ఫిర్యాదు చేశారు. అంజుమన్ స్థలంలో షాపులు కట్టిస్తామంటూ రూ.56 లక్షలు వసూలు చేసి నిర్మించలేదని చెప్పారు.

చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

ప్రజాశక్తి - చిలకలూరిపేట

విద్యార్థి దశలోనే చట్టాలపై అవగాహన పెంచుకోవాలని గుంటూరు జాగర్లమూడి చంద్రమౌళి కాలేజ్ ప్రిన్సిపల్ చిట్టి నేను సుధాకర్ అన్నారు. సోమవారం స్థానిక నిఖిల డిగ్రీ కళాశాల విద్యార్థినీ విద్యార్థులకు నూతన చట్టాలపై అవగాహన కల్పించారు. దీనిని గుంటూరు జాగర్లమూడి చంద్రమౌళి కళాశాల, ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్ సంయుక్త నిర్వహించారు. కార్యక్రమంలో లా కళాశాల ప్రతినిధులు టి.సురేంద్ర ప్రసాద్ (నాని), కె.పుల్లారావు, సయ్యద్ షక్రియ, రోషిని, లహరి, గీతిక, లీలా పవన్, రామకష్ణ, శ్రీకాంత్, దేవకుమార్, హరి, ప్రకాష్, సింధు, గోవర్ధన్, నిఖిల డిగ్రీ కళాశాల అధ్యాపకులు టి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

2న గ్రామసభలు, ఉపాధిహామీపై అవగాహనా సదస్సు

ప్రజాశక్తి - బెల్లంకొండ

ఎంపిడిఓ కార్యాలయంలో ఈ నెల 2న గ్రామసభలు, ఉపాధిహామీపై అవగాహనా సదస్సు నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ హనివిరెడ్డి తెలిపారు. సోమవారం ఎపిడిఓ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పంచాయతీ సెక్రెటరీలు, ఫీల్డ్‌అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, విలేజ్ సర్వేయర్లు, అగ్రికల్చర్, హార్టికల్చర్, సెరికల్చర్ అసిస్టెంట్లు, వెలుగు సీసీలు హాజరవ్వాలని తెలిపారు. కార్యక్రమంలో డిఓపిఆర్‌డి వెంకటరెడ్డి, ఏపీవో కోటమ్మ, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్, ఆర్టికల్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి - చిలకలూరిపేట

చిలకలూరిపేట నియోజకవర్గ స్థాయిలో ప్రమాదాలను నివారించడానికి ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ ఏర్పాటు చేయాలని ప్రజా మేనిఫెస్టో కన్వీనర్, లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ మాదాసు భాను ప్రసాద్ అన్నారు. సోమవారం ఆయన లోక్‌సత్తా పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ నరసరావు పేట సెంటర్లో విద్యార్థులు కాలేజీలకు వెళ్లే సమయంలో ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. గతంలో పలుమార్లు విన్నవించుకున్నా పట్టించుకోవడం లేదని వాపోయారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, సిగ్నల్ లైట్లు ఏర్పాటు చేయాలని డిమాండు చేశారు.

నిధులు కేటాయించండి

ప్రజాశక్తి - పెదకూరపాడు

నియోజకవర్గ అభివద్ధికి నిధులు కేటాయించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని అదికూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ కోరారు. సోమవారం సచివాలయంలో ముఖ్యమంత్రి కలిశారు. నియోజకవర్గంలోని పలు సమస్యలు వివరించి వాటికి కావలసిన నిధులు మంజూరు చేయవలసిందిగా కోరినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

పరిశుభ్రత పాటించాలి

ప్రజాశక్తి పెదకూరపాడు

మండలంలోని లగడపాడు ఎంపిపి స్కూలు ఆవరణలో సోమవారం స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం నిర్వహించారు చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్ లగడపాడు బ్రాంచి మేనేజర్ గంగాధర్ , పాఠశాల ప్రధానోపాధ్యాయులు వరలక్ష్మి మాట్లాడారు. గ్రామస్తులు, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

అన్ని వార్డుల అభివృద్ధే లక్ష్యం : మున్సిపల్ ఛైర్మన్

ప్రజాశక్తి - చిలకలూరిపేట

మున్సిపాలిటీలో అన్ని వార్డుల అభివృద్ధే లక్ష్యమని చిలకలూరిపేట మున్సిపల్ ఛైర్మన్ రఫాని అన్నారు. సోమవారం మున్సిపల్ సాధారణ సమావేశం నిర్వహించారు. అజెండా చదవటానికి ముందుగా నూతన బాధ్యతలు స్వీకరిం చిన మున్సిపల్ కమిషనర్ పి.శ్రీహరిబాబు ఇతర అధికారుల పరిచయ కార్యక్రమం నిర్వహించారు కౌన్సిలర్లు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇస్తూ ఎమ్మెల్యే ప్రతిపాటి పుల్లారావు త్వరలో మున్సిపాలిటీకి వివిధ పనుల నిమిత్తం నిధులు మంజూరి చేయిస్తారని అన్ని వార్డుల్లోనూ వివక్షతకు తావు లేకుండా అభివృద్ధి పనులు చేపడతామని ఛైర్మన్ హామీ ఇచ్చారు. గతంలో కొన్ని తప్పులు జరిగిన మాట వాస్తవమేనని అటువంటి తప్పులు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. వార్డుల్లో పారిశుధ్య పనులు అధ్వానంగా ఉన్నాయని, పనులపై దృష్టి సారించడం లేదని, ఆక్రమణలు చోటుచేసుకుంటున్నా పట్టించుకోవడం లేదని కౌన్సిల్ సభ్యులు కునాల ప్రమిలా, కొత్త కుమారి, పి.శివకుమారి, ఈసుఫ్ అలీ,బిట్రా రాజేంద్ర ధ్వజమెత్తారు. పలువురు అడిగిన పలు ప్రశ్నలకు మున్సిపల్ కమిషనర్ పి.శ్రీహరిబాబు సమాధానం ఇస్తూ ఆక్రమణల తొలగింపు అన్ని ప్రాంతాల్లో ఉంటుందని స్వచ్ఛందంగా తొలగించుకోవాలని పత్రికల ద్వారా ఆక్రమణదారులకు తెలియజేశామని నోటీసులు ఇస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు సిబ్బంది కౌన్సిలర్లు పాల్గొన్నారు.

తారురోడ్డు పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి - బెల్లంకొండ

మండల పరిధిలోని బ్రహ్మంగారి మఠం దగ్గర నుండి చంద్రాజుపాలెం కాల్వ వరకు రూ.కోటీ 50 లక్షలతో తారురోడ్డు నిర్మాణ పనులకు సోమవారం శంకుస్థాపన. ఈ పనులను జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో రోడ్డు నిర్మాణం చేపట్టనున్నారు. పెదకూరపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ చొరవతో రూ.కోటీ 50 లక్షలతో పనులు ప్రారంభించారు. దీంతో ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న చంద్రాజుపాలెం గ్రామ ప్రజల కల నెరవేరనుంది. మండల స్థాయి నాయకులు పనులు ప్రారంభించడంతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా మండల నాయకులు మాట్లాడుతూ గత కొన్ని నెలలగా మండల పరిధిలోని చంద్రాజు జుపాలెం గ్రామంలో సరైన రోడ్లు లేక ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఎన్నికల సమయంలో పెద్దకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ఇచ్చిన హామీ మేరకు మాట నిలబెట్టుకున్నారని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ ప్రధాన కార్యదర్శి పిఎస్ కె.మస్తాన్ షరీఫ్, టిడిపి మండల అధ్యక్షుడు. నల్ల మేకల లక్ష్మీనారాయణ. అక్కల వెంకటరామిరెడ్డి. ఆసుల జగన్, ఓర్సు ఆనందు బీసీ సెల్ అధ్యక్షుడు గుంజా గంగారావు, బెల్లంకొండ గ్రామపంచాయతీ సర్పంచి గడ్డి పర్తి సముద్రం. పార్లమెంట్ కార్యదర్శి తమ్మిశెట్టి సత్యనారాయణ, తమ్మిశెట్టి రామకృష్ణ, గ్రామ అధ్యక్షులు రాంబాబు, చెరుకుపల్లి శ్రీను, ముద్దా మంగయ్య పాల్గొన్నారు.

ఎక్సైజ్ సిఐగా తులసి

ప్రజాశక్తి - క్రోసూరు

ప్రభుత్వ మద్యం పాలసీని సమర్ధవంతంగా అమలు చేయడానికి సమర్ధవంతంగా పని చేస్తానని ఎక్సైజ్ నూతన సిఐ టి.తులసి అన్నారు. సోమవారం వారు ఉద్యోగబాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ మద్యం పాలసీని సమర్ధవంతంగా అమలు చేయడంతో పాటు, మత్తుపదార్థాలను, నాటు సారాయిని అక్రమమద్యాన్ని ,గంజాయిని అరికట్టడానికి అంకిత భావంతో పనిచేస్తానని చెప్పారు. ఈ సందర్భంగా స్థానిక సిబ్బంది అభినందనలు తెలిపారు.

ఎక్సైజ్ సిఐగా శ్రీనివాసులు

ప్రజాశక్తి - పెదకూరపాడు

పెదకూరపాడు ఎక్సైజ్‌గా వి.శ్రీనివాసులు సోమవారం బాధ్యతలు చేపట్టారు. బాపట్ల ఎస్‌ఐగా పని చేశారు. ప్రమోషన్‌తో కూడిన బదిలీపై పెదకూరపాడు ఎక్సైజ్ సీఐగా నియమితులయ్యారు. చట్ట వ్యతిరేకంగా మద్యం అమ్మే వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు.

ప్రత్యేక అధికారిగా బూసిరెడ్డి

ప్రజాశక్తి - కారంపూడి

కారంపూడి మండల ప్రత్యేక అధికారిగా బూసిరెడ్డి బాధ్యతలు సోమవారం చేపట్టారు. నీటి యాజమాన్య సంస్థ జిల్లా ఇన్‌ఛార్జి ప్రాజెక్టు డైరెక్టర్‌గా విధులు నిర్వహిస్తూ ప్రభుత్వ ఆదేశాల మేరకు మండల ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఉపాధిహామీ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ప్రత్యేక అధికారి బూసిరెడ్డిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గంట శ్రీనివాస రెడ్డి, ఏపీవో కోటిరెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్లు బోల్నేడి. హరి, వీర్ల అంకయ్య, మల్లికార్జునరావు, పాతూరి. అజయ్, రామారావు పాల్గొన్నారు.

ప్రపంచ క్రీడల్లో కెఎల్‌యు విద్యార్థినికి కాంస్య పతకం

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

ఇటలీలో గత నెల 6 నుండి 23వ తేదీ వరకు నిర్వహించిన ప్రపంచ స్కేట్ క్రీడలు-2024లో కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీ ఇసిఇ విద్యార్థినీ ఆర్యని చెబోయిన కాంస్య పతకం సాధించిందని వర్శిటీ వైస్ చాన్సులర్ డాక్టర్ జి.పార్ధసారదివర్మ సోమవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ వర్శిటీలో క్రీడాకారులను ఎంతగానో ప్రోత్సాహమిస్తున్నట్లు తెలిపారు. క్రీడల్లో రాణిస్తున్న వారికి తమ వర్శిటీలో వంద శాతం ఫీజు రాయితీ ఇస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో వర్శిటీ వర్శిటీ వైస్ చాన్సులర్ డాక్టర్ జి.పార్ధసారదివర్మ, ప్రోపెసర్ వైస్ చాన్సులర్లు డాక్టర్ ఎవిఎస్.ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్ రామ్, డాక్టర్ కె.రాజశేఖరరావు, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, విద్యార్థి సంక్షేమ విభాగం ఇన్‌ఛార్జి డీన్ డాక్టర్ కెఆర్ఎస్.ప్రసాద్, క్రీడల అసోసియేట్ డీన్ డాక్టర్ కె.హరికిషోర్ పాల్గొని విద్యార్థిని ఆర్యని చెబోయినను అభినందించారు.

వైన్స్ సిబ్బందికి ఉద్యోగభద్రత కల్పించాలి

ప్రజాశక్తి - తెనాలి

మద్యం దుకాణాల్లో పని చేస్తున్న తమకు ఉద్యోగభద్రత కల్పించాలని కోరుతూ సూపర్‌వైజర్లు, సేల్స్‌మెన్ సంఘం నాయకులు ఎపిస్టేట్ బేవరేజస్ కార్పోరేషన్ కాంట్రాక్టు అండ్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున ఐఎంఎల్ డిపో మేనేజర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు పినపాటి కొండలరాజు మాట్లాడుతూ ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ పలుమార్లు డిపో మేనేజర్, అధికారులను కలిసి వినతి పత్రాలు సమర్పించిన ఎలాంటి స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి తమను ఆదుకోవాలని కోరారు. లేనిపక్షంలో ఈ నెల మొదటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా విధులను బహిష్కరిస్తామని హెచ్చరిక చేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ రజాక్, అసోసియేషన్ నాయకులు ధనరాజుపల్లి సురేష్, భాస్కర్, గోపి, ప్రకాష్, ఆనంద్, అశోక్, శ్రీనివాస్, నాగూర్, సందీప్, పలువురు సేల్స్‌మెన్, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

రాజారావుకు సేవారత్న అవార్డు

ప్రజాశక్తి - మంగళగిరి

అంతర్జాతీయ సాహిత్య సాంస్కృతిక సామాజిక సేవా సంస్థ వారు మంగళగిరికి చెందిన ఎపి ఎస్‌సి, ఎస్‌టి రైట్స్ ప్రొడక్షన్ కౌన్సిల్ అధ్యక్షులు బుల్లా రాజారావుకు మహాకవి గుర్రం జాషువా పురస్కారం, సేవారత్న అవార్డును అందజేశారు. దీనికి విజయవాడ ఠాగూర్ గ్రంథాలయం వేదిక అయ్యింది. ఆదివారం నిర్వహించిన మహాకవి గుర్రం జాషువా 129వ జయంతి సందర్భంగా సేవారత్న అవార్డును బుల్లా రాజారావుకు అందించారు. కార్యక్రమంలో కళాపరిషత్ కార్యదర్శి వి.ప్రకాశరావు, సహాయ కార్యదర్శి జివిఎస్ .రాజు, జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు గార్లపాటి దాస్, నీడిలి నాగలక్ష్మి, పి.రవిరాజు, నన్నెపాగ ప్రశాంతి, వట్టిపు మరియదాస్ పాల్గొన్నారు.

ప్రాతూరు కరకట్టపై గస్తీ పెంచాలి

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

గంజాయి, డ్రగ్స్ మాఫియా మూకలు భారీ నుండి ప్రజలను రక్షించాలని, ఎంటిఎంసీ పరిధిలోని ప్రాతూరు గ్రామ నివాసి తలకల నాగేంద్రబాబు (మరియ బాబు) సోమవారం తాడేపల్లి పోలీస్ స్టేషన్ సిఐ కల్యాణ రాజుకు సోమవారం వినతిపత్రం అందజేశారు. ప్రధానంగా ప్రాతూరు గ్రామ పరిధిలోని, కృష్ణానది పరివాహక ప్రాంతం, హిందూ స్మశాన రోడ్డు, ఎస్‌సి బరియల్ గ్రౌండ్ రోడ్డు, అభినందన లేఅవుట్ రోడ్డు ప్రాంతంలో ప్రతిరోజూ సాయంత్రం ఏడు గంటల నుండి 12 గంటల వరకు పోలీస్ గస్తీని ఉంచాలని ఆయన కోరారు. తక్షణమే తాడేపల్లి పోలీస్ స్టేషన్ అధికారులు స్పందించాలని కోరారు. స్పందించిన సీఐ కల్యాణ్‌రాజు సానుకూలంగా స్పందించి గస్తీ ఏర్పాటు చేస్తామన్నారని తెలిపారు.

కొత్త పోలింగ్‌కేంద్రాల ఏర్పాటుకు ఆమోదం

ప్రజాశక్తి - మంగళగిరి

స్థానిక రెవెన్యూ కార్యాలయంలో ఫొటో ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ-2025 కార్యక్రమంలో భాగంగా మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గంలోని పోలింగ్ కేంద్రాల హేతుభద్రీకరణ ప్రతిపాదనల అంశంపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం సోమవారం నిర్వహించారు. మంగళగిరి నియోజకవర్గ ఓటర్ల నమోదు అధికారి ఎ.లక్ష్మి కుమారి పాల్గొని రాజకీయ పార్టీల అభిప్రాయాలను కోరారు. మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గంలోని పోలింగ్ కేంద్రాల ప్రతిపాదనల విషయమై లొకేషన్ మార్పు కోసం మూడు పోలింగ్ కేంద్రాలను, నా మినీక్ లేచర్ చేంజ్, ఆరు పోలింగ్ కేంద్రాలను, కొత్త వాటికి సంబంధించి 17 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మంగళగిరి తహశీల్దారు షేక్ సుభాని, కార్పొరేషన్

అసిస్టెంట్ కమిషనర్ లక్ష్మీపతిరావు, సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ఎస్.చంగయ్య, సిపిఎం పట్టణ కార్యదర్శి వై.కమలాకర్, వైఎస్ఆర్‌సిపి నియోజకవర్గ సమన్వయకర్త డి.వేమారెడ్డి, టిడిపి పట్టణ ఉపాధ్యక్షులు జి.దుర్గారావు, ఎస్‌పి నాయకులు కె.సుబ్బారావు పాల్గొన్నారు.

రబి పంటకు రైతులు సన్నద్ధం కావాలి

ప్రజాశక్తి - తాడికొండ

ఆచారి అంజిరంగ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో రబి పంటకు సన్నద్ధతపై సోమవారం ఒక్కరోజు వర్క్‌షాప్ నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా విశ్వవిద్యాలయ ఉపకులపతి డాక్టర్ ఆర్.శారద జయలక్ష్మి దేవి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివిధ తెగుళ్లను తట్టుకునే రకాలను రైతులకు రబీ పంటకి అందుబాటులో ఉంచాలన్నారు. విశ్వవిద్యాలయంలో సోయాబీన్స్ పంటపై పరిశోధనలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. జీవనఎరువులు, జీవన్ నియంత్రణపై రైతులలో అవగాహన పెంచి రసాయనాల వాడకాన్ని తగ్గించవచ్చని పేర్కొన్నారు. ఖరీఫ్ పంట కాలంలో ప్రతికూల వాతావరణ పరిస్థితుల వలన అనేక ప్రాంతాల్లో పంటకు నష్టం వాటిల్లిందని, రానున్న రబి పంట కాలంలో వివిధ పంటల సాగు విస్తీర్ణం, దిగుబడి పెంచే దిశగా శాస్త్రవేత్తలు ప్రణాళికలు రూపొందించాలని అన్నారు. విశ్వవిద్యాలయం విడుదల చేసిన అధిక దిగుబడును ఇచ్చే రకాలను సాంకేతికతను రైతులకు అందించాల్సిన అవసరం ఉందన్నారు. పంటల ఇంటర్సిటీ పంటల వైవిధ్యం అనే అంశాలపై దృష్టి సారించి రైతులకు ఆదాయం పెంచే విధంగా కృషి చేయాలని పరిశోధనా సంచాలకులు డాక్టర్ పివి .సత్యనారాయణ అన్నారు. మాజీ అసోసియేట్ డైరెక్టర్ అఫ్ రీసెర్చ్ డాక్టర్ బి.రోశయ్య మాట్లాడుతూ పత్తిలో గులాబీ రంగు పురుగు, యాజమాన్యం పురుగుమందుల పిచికారీల డ్రోన్ల ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో మాజీ విస్తరణ సంచాలకులు డాక్టర్ ఆలపాటి సత్యనారాయణ డాక్టర్ జి .సురేష్ శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

విద్యార్థులు స్వచ్ఛత వైపు అడుగులు వేయాలి

ప్రజాశక్తి - మేడికొండూరు

విద్యార్థులు స్వచ్ఛతా వైపు అడుగులు వేయాలని, జన చైతన్య సమితి కార్యదర్శి తుళ్లూరి సాంబశివరావు అన్నారు. మండలంలోని సిరిపురం జిల్లా పరిషత్ హైస్కూల్లో ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి సౌజన్యంతో, జన చైతన్య సమితి ఆధ్వర్యంలో స్వచ్ఛత హిసేవ, స్వభావ స్వచ్ఛత.. సంస్కార్ స్వచ్ఛతలపై విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలను సోమవారం నిర్వహించారు. ఈ పోటీలలో అత్యంత ప్రతిభ కనబరచిన విద్యార్థిని విద్యార్థులకు కాలుష్య నియంత్రణ మండలి వారి నుండి ప్రశంసాపత్రాలు, ప్రోత్సాహక బహుమతులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహించే స్వచ్ఛత హిసేవలో అందరూ భాగస్వాములు కావాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలసి స్వచ్ఛతాహీ సేవపై ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ర్యాలీని నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీదేవి, సామ్రాజ్యలక్ష్మి, బాలశౌరి, హుస్సేన్ బాబు,జన చైతన్య సమితి కోఆర్డినేటర్ వెలీతోటి అనిల్ కుమార్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తెనాలి

పట్టణంలోని 3, 14, 15 వార్డులలో చేపట్టిన ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలను మున్సిపల్ చైర్ పర్సన్ తాడిబోయిన రాధిక, కమిషనర్ బి.శేషన్న సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ స్వచ్ఛతా హి సేవ కార్యక్రమాలలో భాగంగా పట్టణంలోని 40 వార్డులలో ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కమిషనర్ మాట్లాడుతూ పారిశుధ్య పనులను పర్యవేక్షించడమే కాకుండా, పారిశుధ్య కార్మికుల సంక్షేమం దృష్ట్యా వారికి ఉచిత వైద్య శిబిరాలనూ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ఎంఇ శ్రీనివాసరావు, ఎంహెచ్ఓ డాక్టర్ కె.హెలెన్ నిర్మల, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, సచివాలయ శానిటరీ కార్యదర్శులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాద బాధితులకు చేయూత

ప్రజాశక్తి - తెనాలి

రూరల్ గ్రామం అంగలకుదురు మహాలక్ష్మిగుడి వద్ద సంభవించిన అగ్ని ప్రమాదంలో సర్వం పోగొట్టుకున్న రెండు కుటుంబాలకు రెడ్‌క్రాస్ తరుపున ఏర్పాటు చేసిన డ్రై రేషన్, కిచెన్ సామాగ్రి, టార్పాలిన్ పట్టా, సోప్స్ కిట్, బియ్యం, నూనెలను తహశీల్దార్ కెవి.గోపాలకృష్ణ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా రోటరీక్లబ్ ప్రతినిధి సత్యనారాయణ స్వతహాగా స్పందించి రూ.ఐదువేల చొప్పున బాధిత కుటుంబాలకు నగదు అందించారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ ప్రతినిధి కనగాల నాగభూషణం, గ్రామ పంచాయతీ సర్పంచ్ వి.రాజ్యలక్ష్మి, రెడ్‌క్రాస్ కార్యదర్శి ఎం. భానుమతి, కో-ఆర్డినేటర్ ఎస్‌కె.జానీ రసూల్, సభ్యులు బుజ్జిబాబు, కోశాధికారి ఎన్.శ్రీమన్నారాయణ మూర్తి పాల్గొన్నారు.

పేదలకు దోమతెరలు పంపిణీ

ప్రజాశక్తి - మంగళగిరి

వడ్డేశ్వరం రైలు గేటు పక్కన ఉంటున్న నిరుపేదలకు విజయ హెల్త్‌కేర్ ట్రస్టు వారు దోమతెరలను ఉచితంగా సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆ ట్రస్టు ఫౌండర్ కాగితాల స్వాతి గౌడ్ మాట్లాడుతూ ఆకలి ఎంత ముఖ్యమో ఆరోగ్యమూ అంతేముఖ్యమన్నారు. రాత్రిపూట నిద్రించేటప్పుడు దోమలు, ఈగల బెడదతో పేదలు కునుకు దూరమవుతారన్నారు. అలాంటి వారి కోసం తమ ట్రస్టు తరపున దోమతెరలు పంపిణీ చేశామని పేర్కొన్నారు. దాతల సహాయంతో పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దాతలు ముల్లపూడి సుబ్బారావు, మున్నంగి ప్రమీల, కౌతవరపు రాజ్యలక్ష్మి, పోలిశెట్టి దీవెనమ్మ, ట్రస్ట్ మెంబర్ తాళ్ళ చెంచి రెడ్డి పాల్గొన్నారు.

ముగిసిన పౌష్టికాహార వారోత్సవాలు

ప్రజాశక్తి - తాడికొండ

పౌష్టికాహార మాసోత్సవాల ముగింపు సందర్భంగా ఐసిడిఎస్ తాడికొండ, పొన్నెకల్లు సెక్టార్ పరిధిలో అంగన్వాడీ కార్యకర్తలు సోమవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ ప్రసూన మాట్లాడుతూ పౌష్టికాహారం అంటే ఖరీదైనది కాదని, తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలున్న ఆహారం తీసుకోవడమేనని అన్నారు. అలాంటి ఆహారాన్ని ఎలా తయారు చేసుకోవాలో అవగాహన కల్పించారు. ఇంటికి వెలుగు పాపాయి - కంటికి వెలుగు బొప్పాయి, ఆకుకూరలు ఆరోగ్యానికి మంచివి 'మునగాకు తినండి.. 200 రకాల జబ్బుల నుండి రక్షణ పొందండి' వంటి నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. పౌష్టికాహార లోపం లేని సమాజాన్ని నిర్మించడానికి కృషి చేస్తామని తల్లులు, బాలింతలు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ సిహెచ్ కళావతి, వై.శ్రీలత, కెవికె సైంటిస్ట్ డాక్టర్ దీప, పిహెచ్‌సి డాక్టర్ బి.భార్గవ్ గర్భిణులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - కొల్లిపర

ఆరోగ్యమే మహాభాగ్యం అని మున్నంగి సెక్టార్ సూపర్‌వైజర్ వెంకటలక్ష్మి అన్నారు. పోషకాహార ముగింపు వారోత్సవాల్లో భాగంగా మున్నంగి అంగన్వాడి కేంద్రంలో సెక్టార్ సూపర్‌వైజర్ వెంకటలక్ష్మి పాల్గొన్నారు. ఆహారంలో ఆకుకూరలు చిరుధాన్యాలు పండ్లు తీసుకుంటే వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. రక్తహీనత లోపం ఉన్న వారు తప్పకుండా పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఇచ్చే ఆహార పదార్థాలను ప్రదర్శించారు. గ్రామంలో పోషకాహార మహాప్రతిజ్ఞ ర్యాలీ నిర్వహించారు.

ప్రజల నుంచి ఎమ్మెల్యే మాధవి వినతుల స్వీకరణ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి సోమవారం తన కార్యాలయంలో ప్రజల నుండి పలు సమస్యల పై అర్జీలను స్వీకరించారు. ప్రధానంగా వైసిపి ప్రభుత్వం హయాంలో వివిధ కారణాలతో తమ పెన్షన్ల ను తొలగించారని,తిరిగి వాటిని పునరుద్ధరించి తమకు ఆదుకోవాలని పలువురు వదులు కోరారు. అలాగే గుజ్జనగుండ్లలోని మారుతి నగర్ హరిజన కాలనిలో సరిఅయిన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవటంతో వలన మురుగునీరు రోడ్ల మీద పొంగి పొర్లుతున్నదని,వీధి దీపాలు కూడా వెలగటం లేదని ఎమ్మెల్యే దష్టికి తీసుకొని రాగా సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ నిచ్చారు. శ్రీనివాసరావు పేట 4వ లైన్ లో రోడ్లు ధ్వంసం అయ్యాయని,కొత్త రోడ్లు నిర్మించాలని ఎమ్మెల్యేను కోరగా త్వరలోనే క్షేత్రస్థాయి పర్యటించి,సమస్యను పరిష్కరిస్తానన్నారు.

ఈ-బైక్ డిజైన్‌ల పోటీల్లో ఆర్‌విఆర్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-గుంటూరు

ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలెజి విద్యార్థులు రూపొందించిన ఎలక్ట్రికల్ బైక్ జాతీయ స్థాయిలో అవార్డు సాధించటం ఆనందదాయకం అని కళాశాల అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డాక్టర్ జగదీష్ మద్దినేని పేర్కొన్నారు. మెకట్రోస్ మోటార్ ఆధ్వర్యంలో కోయంబత్తూర్‌లో శ్రీరామకృష్ణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కాలెజిలో సెప్టెంబర్ 24-27 తేదీల్లో ఎలక్ట్రిక్ బైక్ డిజైన్ చాలెంజ్ -సీజన్ 4.0 పేరుతో నిర్వహించిన జాతీయ స్థాయి పోటీల్లో ఆర్‌విఆర్ విద్యార్థులు తయారు చేసిన ఈబైక్ వివిధ విభాగాల్లో నిర్వహింఇన పోటీల్లో బెస్ట్ యాసలరేషన్, బెస్ట్ హీల్ క్లింబింగ్, ఆటోక్రోస్, బెస్ట్ రన్నర్ అవార్డుతో ఓవర్ ఆల్ విన్నర్ అవార్డు సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయా విద్యార్థులకు కళాశాల సెక్రెటరీ రాయపాటి గోపాలకృష్ణ, ట్రెజరర్ డాక్టర్ కె.కృష్ణప్రసాద్, ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్ తదితరులు అభినందించారు.

గుండె జబ్బులపై హిందూ ఫార్మసీలో సదస్సు

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక అమరావతి రోడ్డు లోని గల హిందూ ఫార్మసీ కళాశాలలో ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా గుండె జబ్బులపై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో రమేష్ హాస్పిటల్స్ కన్సల్టెంట్ కార్డియాలజిస్ట్ డాక్టర్ ఎల్. రామారావు మాట్లాడుతూ గుండె ఆరోగ్యాన్ని కాపాడేందుకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి తెలియజేశారు. గుండె జబ్బుల నిర్ణయానికి చేసే ఇసిజి, ఎకో కార్డియోగ్రామ్, యాంజియోగ్రామ్ లాంటి పరీక్షలు, వాటి ప్రాధాన్యతను వివరించారు. డయాబెటీస్, మూత్ర పిండాల సమస్యలు, రక్తపీడనం ఉన్న వారు క్రమం తప్పకుండా కార్డియాలజిస్ట్ సలహాతో చికిత్స పొందాలని అన్నారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు, కరస్పాండెంట్ డాక్టర్ ఎస్.మధుసూదనరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎంవి.నాగభూషణం, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.ప్రత్యూష, ఫార్మా.డి. డైరెక్టర్ డాక్టర్ పి. సీతారామయ్య, హెచ్.ఓ.డి డాక్టర్ ఎన్.హేమకుమారి తదితరులు పాల్గొన్నారు.

రేపు మాస్ క్లీనింగ్ : కమిషనర్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

స్వచ్చతా హి సేవా ముగింపు కార్యక్ర మాల్లో భాగంగా అక్టోబర్ 2న గుంటూరు నగరంలోని ప్రభుత్వ మహిళా కళాశాలలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజల భాగ స్వామ్యంతో మెగా మాస్ క్లీనింగ్ నిర్వహించ నున్నారు. అనంతరం శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో ప్రజారోగ్య కార్మికులకు సన్మానం, పిపిఈ కిట్ల పంపిణీ కార్యక్రమం జరుగు తుందని, అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు అధి.కారులను ఆదేశించారు. అక్టోబర్ 2 న స్వచ్చతా హి సేవా కార్యక్రమం ముగింపు కార్యక్రమాల నిర్వహణపై సోమవారం నగరపాలక సంస్థ కౌన్సిల్ హాల్లో అదనపు కమిషనర్, డిప్యూటీ కమిషనర్లు, విభాగాధిపతులు, ఇతర విభాగాల అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ సెప్టెంబర్ 17 నుండి గుంటూరు నగరంలో స్వచ్చత హి సేవాలో భాగంగా ప్రజలను, స్వచ్చంద సంస్థలను, విద్యార్థులు, యువత, వివిధ వర్గాల భాగస్వామ్యంతో పలు కార్యక్రమాలు చేపట్టామన్నారు. అక్టోబర్ 2 మహత్మా గాంధీ జయంతి సందర్భంగా ముగింపు కార్యక్రమంలో మెగా క్లీనింగ్,కార్మికులకు సన్మానం చేస్తామన్నారు. అదనపు కమిషనర్ సిహెచ్.ఓబులేసు, డిప్యూటీ కమిషనర్లు సిహెచ్.శ్రీనివాస్, డి.శ్రీనివాసరావు, టి.వెంకట కృష్ణయ్య, సిటి ప్లానర్ రాంబాబు, ఎస్.ఈ. శ్యాం సుందర్, ఎంహెచ్ఓలు మధుసూదన్, రామారావు, ఆనంద కుమార్ పాల్గొన్నారు.

విజేతలతో ఎమ్మెల్సీ కె ఎస్ లక్ష్మణరావు, యుటిఎఫ్ నాయకులు

ఉల్లాసంగా ..ఉత్సాహంగా యుటిఎఫ్ క్రీడోత్సవాలు

విన్నర్‌గా వినుకొండ, రన్నరప్‌గా గురజాల

జిల్లాస్థాయి విజేతలకు బహుమతులు ప్రదానం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

యుటిఎఫ్ స్వర్ణోత్సవంలో భాగంగా నరసరావుపేట పట్టణం సత్తెనపల్లి రోడ్డులోని డాక్టర్ కోడెల శివప్రసాదరావు క్రీడా ప్రాంగణంలో నిర్వహించిన జిల్లా స్థాయి క్రీడా పోటీలలో ప్రతిభ చాటిన ఉపాధ్యా యులకు బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు పాల్గొని ప్రతిభ చాటిన ఉపాధ్యాయులకు మెమెంటోలు బహుమతులు అందజేసినట్లు జిల్లా అధ్యక్షా ప్రధాన కార్యదర్శులు సోమ వారం తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి విజయ సారధి విజేతలను ప్రకటించారు. కార్యక్రమంలో జిల్లా బాధ్యులు కె. శ్రీనివాస్ రెడ్డి, ఎం మోహన్‌రావు, ఏ భాగేశ్వరి దేవి, జె.వాల్యా నాయక్, షేక్ కాసిం పీరా, ఎన్. సుందరరావు, తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో విజేతలు : వాలీబాల్‌లో విన్నర్ గురజాల, రన్నర్ నరసరావు పేట, షటిల్ బ్యాడ్మింటన్ డబుల్ పురుషులు విన్నర్ చిలకలూరిపేట, రన్నర్ గురజాల, సింగిల్ విన్నర్ ఖాదర్ మస్తాన్ చిలకలూరిపేట , రన్నర్ వెంకట రామయ్య నరసరావుపేట. క్యారమ్స్ డబుల్స్ విన్నర్ షేక్ మస్తాన్ వలి, స్వర్ణ రాజు గురజాల విజయం సాధించగా, బి శ్రీనివాసరావు హరి ప్రసాద్ నరసరావుపేట రన్నర్స్‌గా నిలిచారు. ఛెస్‌లో విజేతలుగా నర సరావుపేట నుండి కోటేశ్వరరావు, సాంబశివరావు విజేతలుగా నిలిచారు.

మహిళా క్రీడాకారులు: 100 మీటర్ల పరుగు పందెంలో 45 ఏళ్ల విభాగంలో మాదల జిల్లా పరిషత్ హై స్కూల్ ఉపాధ్యాయిని ఎన్ జ్యోతి ప్రథమ స్థానం సాధించగా, నరసరావుపేట మండల పరిషత్ బిహెచ్ఎస్ పాఠశాల ఉపాధ్యాయిని బి.రోజా రాణి ద్వితీయ స్థానం సాధించారు. 45 ఏళ్ల లోపు విభాగంలో బొప్పూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయిని కె. నాగమణి ప్రథమ, మాదల జిల్లా పరిషత్ హై స్కూల్ ఉపాధ్యాయిని యు సత్యవతి ద్వితీయ సాధించారు. 200 మీటర్ల పరుగు పందెంలో 45 ఏళ్ల విభాగంలో రొంపిచర్ల జిల్లా పరిషత్ హై స్కూల్ ఉపాధ్యాయిని కె. కార్మల్ మేరీ ప్రథమ, పిడుగురాళ్ల జిల్లా పరిషత్ హై స్కూల్ ఉపాధ్యాయిని వి వరలక్ష్మి నరసమ్మ ద్వితీయ స్థానం సాధించారు. 45 ఏళ్ల లోపు విభాగంలో జిల్లా పరిషత్ ఉపాధ్యాయిని బొప్పూడి కె నాగమణి ప్రథమ, కారుచోల జిల్లా పరిషత్ హైస్కూల్ ఉపాధ్యాయిని పిరమా ద్వితీయ స్థానం సాధించారన్నారు. 400 మీటర్ల స్పీడ్ వాక్‌లో రొంపిచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయిని కె. కార్మిల్ మేరీ, నరసరావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయిని జి రాఘవమ్మ ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించారు. షాట్ పుట్ - జావెలిన్ త్రోలో తూబాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయిని షేక్ రషీద, మాదల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయిని యు సత్యవతి ప్రథమ, ద్వితీయ స్థానం సాధించారు. క్యారమ్స్ లో బీ ఎన్ నాగజ్యోతి, నాగరాజ కుమారి, చెస్ లో కె.ఉషా శౌరి రాణి, నాగరాణి ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించారని నాయకులు తెలిపారు.

డిప్యూటీ డిఇఒ పై గ్రీవెన్స్‌లో ఫిర్యాదు

స్థలాన్ని ఆక్రమించి మాపైనే కేసులు పెడుతున్నాడని బాధితురాలి ఆవేదన

ప్రజాశక్తి-గుంటూరు

కుటుంబ సభ్యులతో గ్రీవెన్స్‌కు వచ్చిన జ్యోతిలక్ష్మి

పాఠశాల విద్యాశాఖలో గతంలో పలు హోదాలలో పనిచేస్తున్న డిప్యూటీ డిఇఒ మేకతోటి వెంకటప్పయ్యపై గుంటూరు వాసవి నగర్‌కు చెందిన చెట్టి జ్యోతిలక్ష్మి కలెక్టర్ గ్రీవెన్స్‌లో ఫిర్యాదు ఇచ్చారు. తమ స్థలాన్ని అద్దెకు తీసుకొని, తర్వాత ఫోర్జరీ పత్రాలు సృష్టించి, తమకు తెలియకుండా తప్పుడు పత్రాలపై నిజమైన బాధితుడిలాగా మాపైనే కేసు వేశాడని, మాకు న్యాయం చేయాలని బాధితురాలు వాపోయారు. వెంకటప్పయ్య కుమార్తె విష్ణుప్రియ పేరుతో కార్‌బజార్ నిర్వహించటానికి నోటి మాటపై అద్దెకు తీసుకున్నాడని, చాలా కాలం అద్దె కూడా ఇవ్వలేదని, అడిగితే మేక తోటి సుచరిత తమ బంధువని చెప్పేవాడని, దీంతో మేము వెళ్లి సుచరితను కలిసి మాట్లాడిన తర్వాత అద్దె ఇస్తున్నాడన్నారు. 2024 జన వరిలో తన భర్త నాగమల్లేశరరావు చనిపోయాడని, అప్పటి నుండి అద్దె ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారన్నారు. మాట్లాడితే ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టి జైల్లో వేయిస్తానని బెదిరిస్తున్నారన్నారు. హోదా, పలుకుబడితో భయబ్రాంతులకు గురి చేస్తున్నాడన్నారు. వెంకటప్పయ్య ఫోర్జరీ చేసి తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించాడని గతంలో ఎస్పీకి ఫిర్యాదు చేశానని తెలిపారు. తర్వాత నాపై తప్పుడు అర్జీ పెట్టారన్నారు. ఓల్డ్ గుంటూరు పోలీసులతో తనకు ఫోన్ చేయించి, స్టేషన్‌కు రమ్మని పిలుస్తున్నారన్నారు. ఫోన్ కాల్స్, స్థలం తాలూకా ఒరిజినల్ డాక్యుమెంట్స్ సంబంధించి అన్ని సాక్ష్యాలూ నా వద్ద ఉన్నాయని, వాటిని తీసుకోవటానికి ప్రయత్నిస్తున్నారని ఆమె తెలిపారు. తన బిడ్డను డాక్టర్ చేయాలన్నది తన భర్త కల అని, తమకు ఉన్న ఏకైక ఆధారం ఆ స్థలం మాత్రమేనని కావున తమకు న్యాయం చేయాలని కోరారు.

విజ్ఞాన్స్ యూనివర్శిటీలో ఇంక్యుబేటర్ సెంటర్ ప్రారంభం

ప్రజాశక్తి - గుంటూరు

చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్, ఫుడ్ టెక్నాలజీ విభాగంలోని అగ్రికల్చరల్ అండ్ హార్టికల్చరల్ సైన్సెస్ డిపార్ట్‌మెంట్, యూఎస్ఏఐడీ, సిఫార్, వరల్డ్ ఆగ్రోఫారెస్ట్రీల సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన టిబిఇఐఇ సెంటర్‌ను సోమవారం ఘనంగా ప్రారంభించారు. ఇంకుబేషన్ సెంటర్‌ను ఇండియాలోని యూఎస్ఏ ఐడీ జనరల్ డెవలప్‌మెంట్ ఆఫీస్ డైరెక్టర్ టెగెన్‌ఫెల్‌డెట్ మార్క్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా విజ్ఞాన్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పి నాగభూషణ్ మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాలలో ఈ సెంటర్‌ను ప్రారంభించిన ఘనత విజ్ఞాన్స్ యూనివర్సిటీకే దక్కుతుందన్నారు. అంతేకాకుండా విజ్ఞాన్‌లో ఏర్పాటు చేసిన సెంటర్ దేశంలోనే రెండవ అత్యధికమైన ఇంకుబేషన్ సెంటరని తెలియజేసారు. దేశ ఆర్థిక వద్ధిని పెంచడంతో పాటు జనాభా ప్రయోజనాలను ప్రభావితం చేయడానికి, గ్రామీణ యువతతో పాటు వ్యాపారవేత్తలలో స్కిల్స్‌ను అభివద్ధి చేసి లక్ష్యాలను సులభతరంగా అందుకునేలా చేయడమే ఈ సెంటర్ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఈ సెంటర్ సహాయంతో రైతుల నుంచి సేకరించిన చెక్కకు వీలైనంత విలువను జోడింపచేయటం, నాన్ వుడ్ ట్రీస్ అవుట్ సైడ్ ఫారెస్ట్ ఉత్పత్తులకు కూడా విలువ జోడించటం, ఆసక్తి కలిగిన ఔత్సాహిక ఇంక్యుబేటీస్‌కు తగిన సౌకర్యాలు కల్పిస్తామన్నారు. ఎపి, అసాం, హర్యానా, ఒడసా, రాజస్థాన్, తమిళనాడు మరియు యూపిలలో జీవనోపాధి, పర్యావరణ పరిరక్షణకు అడవులను విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నారన్నారు. ఈ సెంటర్‌లను ప్రోత్సహించడం ద్వారా కేంద్రం అటవీ ప్రాంతాల వెలుపల చెట్లను విస్తరించడంలో కూడా సహాయ పడుతుందన్నారు. విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ అవుట్‌సైడ్ ఫారెస్ట్ ప్రాంతాల్లో కూడా మొక్కలను విరివిగా పెంచినట్టైతే ప్రజల జీవనోపాధి, పర్యావరణ వ్యవస్థ సేవలను మెరుగుపరుస్తుందన్నారు. అడవులను విపరీతంగా నరకివేయడం వలన ఉష్ణోగ్రతలు పెరిగి గ్లోబల్ వార్మింగ్ పెరిగే అవకాశం ఉందన్నారు. అందువలన ప్రతి విద్యార్థి కూడా ఖాళీ ప్రదేశాలలో గ్రీనరీ మొక్కలను నాటాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఇండియాలోని యూఎస్ఏఐడీ జనరల్ డెవలప్‌మెంట్ ఆఫీస్ డైరెక్టర్ టెగెన్‌ఫెల్‌డెట్ మార్క్, ఎన్విరాన్‌మెంట్ టీమ్ లీడ్ సౌమిత్రి దాస్, సీనియర్ అడ్వైజర్ డాక్టర్ రవి తదితరులు పాల్గొన్నారు.